



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

శుక్రవారం 2, జనవరి, 2026

# ప్రగతి సారథికి 'నవ' శుభాకాంక్షలు

సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్‌ను కలిసిన మంత్రి పొంగులేటి




హైదరాబాద్, సూర్య న్యూస్: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో నూతన సంవత్సర సందడి ఉప్పొంగింది. నూతన సంవత్సరంలోకి అడుగుపెట్టిన వేళ.. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని ఆయన ఛాంబర్‌లో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఇద్దరు నేతలు ఆత్మీయంగా కరచాలనం చేసుకుని, కొత్త ఏడాదిలో ప్రజా పాలనను మరింత ఉన్నత శిఖరాలకు చేర్చాలని సంకల్పించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.



# అటవీ రక్షకులా.. భక్షకులా

- నిబంధనలు ఏమయ్యాయి
- పేదలకేనా అటవీ చట్టాలు
- అటవీ అధికారులకు రూల్స్ వర్తించవా..
- ఫారెస్ట్ భూములు పేదలకు పంచాలి
- రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ

మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) - అనుమతులున్నాయని చెప్పి గుట్టమల్లారం వద్ద రిజర్వ్ ఫారెస్ట్ భూముల్లోని చెట్లను నరికి రోడ్లు వేసి వృథాగా ఉన్న భూములను పేదలకు పంచాలనీ రేణుక అక్షర మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ డిమాండ్ చేశారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ అనుమతులు ఇచ్చారు.

# ఎమ్మెల్యేతో కాసేపు..

విషెస్ తెలిపిన డివిజన్ పోలీసులు



2లో

# నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలి



5లో

జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నూతన సంవత్సరపు వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్




8లో

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు



## ఉప ముఖ్య మంత్రి భట్టి విక్రమార్క మల్లుకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్): నూతన సంవత్సరమును పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ను కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మర్యాద పూర్వకం కలిసి కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# అటవీ రక్షకులా..భక్షకులా

మొదటి పేజీ తరువాయి

అనీ చెబుతూ గుట్ట మల్లారం వద్ద ఇసుక ర్యాంప్ కోసం మామూళ్ల మత్తులో వేల సంఖ్యలో దశాబ్దాల నాటి వృక్షాలు నరికి రోడ్లు వేసారని.. అడవిని రక్షించాల్సిన వారే భక్షించారని ఆవేదన వ్యక్తం చేశారు. కమలాపురం, రాయిగూడెం వంటి ప్రాంతాల్లో వారి సొంత భూముల్లో నివాసాలు ఏర్పాటు చేసుకుంటేనే తమ భూమి అంటూ స్వాధీనం చేసుకునీ నిబంధనలు వల్లించే అటవీ అధికారులు కొన్ని వేల చెట్లు తొలిగించి వన్య ప్రాణులకు ఆవాసం లేకుండా ఎలా చేసారని ప్రశ్నించారు. చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అదే దారి గుండా వెళ్లే ఇసుక లారీల వద్ద 100 నుండి200 రూపాయల చొప్పున వసూలు చేసిన అటవీ అధికారులు ఎవరి అనుమతితో వసూలు చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇసుక ర్యాంపుల కోసం సహజ సిద్ధమైన అడవిని నాశనం చేసి ఇప్పుడు అనుమతులు లేవంటూ... జలపాతాలకు దారి అంటూ మాట మార్చి ప్రజలను పక్కదారి పట్టించే పబ్బం గడుపుతున్నారన్నారు. అసలు నరికిన చెట్లకు, జలపాతాలకు దారి నిర్మించిన అధికారులకు అనుమతులు ఎక్కడ ఉన్నాయో బహిరంగ ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయం పై రాష్ట్ర అటవీ అధికారులను, నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ను కలిసి విషయాన్ని వివరించి అడ్డగోలుగా అడవి నరికిన అటవీ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు విశ్రమించేది లేదని తెలిపారు. అవసరమైతే దశల వారీగా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నాయకురాలు ఎండి షబానా, కోరి శ్యామల,బొడ్డు సౌజన్య, రెడ్డిబోయిన రేణుక, దేరంగుల సుజాత, కన్నాపురం వసంత,దాకూరి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

# ఎస్.జి.ఎఫ్ ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో అన్నదానం





కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్ )- ఆకలితో ఉన్న వారి ఆకలి తీర్చడమే పరమావధిగా ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్(ఎస్ జీ ఎఫ్) జాతీయ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఎస్. జీ. ఎఫ్. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో గురువారం పంచల నాగభూషణం, నాగమణి దంపతుల కుమారుడు కరుణ్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కొత్తగూడెం రైల్వే స్టేషన్,ఆర్ టీసి బస్టాండ్, పోస్ట్ ఆఫీస్ సెంటర్ ల లో దిక్కుమొక్కు లేని వారికి, బిచ్చగాళ్ల కు అన్నదానం నిర్వహించారు. ఎస్. జీ.ఎఫ్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షుడు లోగాని శ్రీనివాస్ సారథ్యం లో జరిగిన ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ జీ ఎఫ్ ఉమెన్స్ గిల్డ్ ప్రతినిధులు లోగాని జ్యోతిరాణి, చుంచు అంజలి,ఎస్ జీ ఎఫ్ సభ్యుడు సిహెచ్. శ్రీనివాసరావు, దాతలు పంచల నాగభూషణం, నాగమణి, అమృత రావు, పాల్,కవిత, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేతో కాసేపు..









## విషెస్ తెలిపిన డివిజన్ పోలీసులు

మణుగూరు ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్) – నూతన సంవత్సరశీ సందర్భంగా పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లును గురువారం ప్రజా భవన్ క్యాంపు కార్యాలయంలో మణుగూరు డిఎస్పి వి.రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీసు అధికారులు మర్యాద పూర్వకంగా కలిశారు.నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని ఎమ్మెల్యేతో కాసేపు ముచ్చటించారు. అనంతరం డిఎస్పీ, మణుగూరు,ఏడూళ్ల బయ్యారం, అశ్వాపురం సీఐ లు పాటి నాగబాబు, కె.వెంకటేశ్వరరావు, అశోకరెడ్డిలతో పాటు ఎస్సైలు నగేష్, సురేష్, శ్రావణ్, పి.వి రావులు ఎమ్మెల్యేకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎమ్మెల్యే కేక్ ను కట్ చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన డాక్టర్ తుమ్మల యుగంధర్



దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గురువారం డాక్టర్ తుమ్మల యుగంధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలను ముఖ్యమంత్రికి తెలియజేశారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా డాక్టర్ తుమ్మల యుగంధర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింత చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో సాగింది.

# ప్రతీ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

## డ్రైవర్లు ఏకాగ్రతతో వాహనాలు నడపాలి

### ఎంవిఐ వెంకట పుల్లయ్య





మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) – ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ ఎస్.వెంకట పుల్లయ్య కోరారు. గురువారం మణుగూరు ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను ఆయన ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని.. హెల్మెట్లు, సీట్ బెల్ట్ లు ప్రయాణంలో ప్రతి ఒక్కరూ ధరించాలని కోరారు. డ్రైవర్ ఏకాగ్రతతో వాహనం నడపాలన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదన్నారు. ఇతరులతో మాట్లాడుతూ వాహనం నడపరాదని..డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని కోరారు.డిఫెన్స్ డ్రైవింగ్ అనగా తనకు తాను రక్షించుకుంటూ ఇతరులను రక్షించుకుంటూ డ్రైవింగ్ చేయడమన్నారు. అనుమతి లేకుండా ఓవర్టేక్ చేయకూడదని..ఎల్లప్పుడూ కుడి నుండి మాత్రమే ఓవర్టేక్ చేయాలని కోరారు .అనంతరం మణుగూరు డిపో మేనేజర్ శ్యాంసుందర్ మాట్లాడుతూ రహదారి భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని ఎదురుగా వచ్చు వాహనాలను పాదాచారులను గమనించి వాహనాలను నడపాలని కోరారు. ప్రతి ఒక్కరూ లైన్ డ్రైవింగ్ చేయాలని.. సెల్ఫోన్ డ్రైవింగ్ చేయరాదన్నారు. డ్రైవర్ సోదరులు సరైన విశ్రాంతి తీసుకోవాలని, ఆర్టీసీ డ్రైవర్లకు అనునిత్యం శిక్షణ ఇవ్వబడుతున్నదని తెలియజేసారు.

# ఏఐటియుసి ఆధ్వర్యంలో 2026 సంవత్సర వేడుకలుకార్మికుల సమక్షంలో కేక్ కట్ చేసిన చంద్ర నరేంద్ర కుమార్





జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) : ఏఐటీయూసీ అనుబంధ అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆంగ్ల నూతన సంవత్సర 2026 వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండలంలోని కొమ్ముగూడెం గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి చంద్ర నరేంద్ర కుమార్ హాజరై కార్మికుల సమక్షంలో కేక్ కట్ చేసారు.కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అనంతరం నరేంద్ర కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా ప్రజావ్యతిరేక విధానాలతో కార్మికులు, ప్రజలు తీవ్రమైన ఆర్థిక భారాన్ని మోస్తున్నారని పేర్కొన్నారు.గత 2025 సంవత్సరంలో పలు రంగాలు ప్రైవేటీకరణ తో ధరల పెరిగి విద్య,ఆరోగ్య, ప్రజల జీవనంపై తీవ్రమైన ప్రభావం చూపాయన్నారు. శ్రమజీవులు తమ హక్కుల కోసం చేసిన పోరాటాలు స్ఫూర్తినిచ్చాయన్నారు. నూతన సంవత్స రంలో ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణకు కార్మిక,రైతు వ్యతిరేక చట్టాల రద్దుకు సామాజిక న్యాయం సాధనకు పోరాటాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేట్ దోపిడీకి వ్యతిరేకంగా ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం ఐక్య పోరాటాలతో నే సాధ్యమవు తుందని నరేంద్ర కుమార్ పేర్కొన్నారు. ప్రజల ఐక్యతతో నే

# న్యాయవాదులు సేవా దృక్పథం కలిగి ఉండాలి



### జూనియర్ సివిల్ జడ్జ్ కీర్తి చంద్రిక రెడ్డి

**ఇల్లందు ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూస్)–** న్యాయవాదులు ప్రజలకు సత్వర న్యాయం అందించడమే కాకుండా సేవా దృక్పథంతో కూడా పనిచేయాలని ఇల్లందు జూనియర్ సివిల్ జడ్జ్ దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు.గురువారం సీనియర్ నోటరీ న్యాయవాది దంతాల ఆనంద్ ఆధ్వర్యంలో రూపొందించిన టెలిఫోన్ డైరెక్టరీని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ గత 10 సంవత్సరాలుగా న్యాయవాదులు, కోర్టు సిబ్బందికి ఉపయోగపడే విధంగా టెలిఫోన్ డైరెక్టరీని రూపొందించి ఉచితంగా అందజేయడం ఎంతో అభినందనీయమని అన్నారు. న్యాయవాదులు కేసులకే పరిమితం కాకుండా ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు.అనంతరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ తన న్యాయవృత్తి ప్రారంభం నుంచే దంతాల ఆనంద్ ప్రజలకు ఉపయోగపడే అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఆయన సేవలను న్యాయవాదులు, పట్టణ ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ద్వితీయ శ్రేణి మెజిస్ట్రేట్ టి.ఇందిరా, పలువురు న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, కోర్టు కానిస్టేబుల్స్ తదితరులు పాల్గొని దంతాల ఆనంద్‌ను అభినందించారు.

# ప్రజా పోరాటాలు సాగించడమే మహాలక్ష్మికి మనమిచ్చే ఘన నివాళి..

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి..

### సిపిఎం ఆధ్వర్యంలో సరోజినీ వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ..





**భద్రాచలం ఆర్ సి, సూర్య (మేజర్ న్యూస్):–** ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాలు నిర్వహించడమే అమర జీవీ గడ్డం మహాలక్ష్మికి మనమిచ్చే ఘన నివాళి అని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి, సీనియర్ నాయకులు బీ.బీ.జి తిలక్ లు అన్నారు. రాజుపేట ఏ శాఖ సీనియర్ సభ్యురాలు అమరజీవి కామ్రేడ్ గడ్డం మహాలక్ష్మి తొమ్మిదో వర్ధంతి సందర్భంగా సిపిఎం ఆధ్వర్యంలో సరోజినీ వృద్ధాశ్రమంలోని వృద్ధులకు పండ్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ముందుగా మహాలక్ష్మి చిత్రపటానికి పార్టీ సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన సభలో నాయకులు మాట్లాడుతూ గడ్డం మహాలక్ష్మి పార్టీ పట్ల విశ్వాసంతో చివరి వరకు పని చేశారని అన్నారు. మార్క్సిస్టు పార్టీ సభ్యురాలుగా తాను పనిచేయడంతో పాటు తన కుటుంబ సభ్యులను కూడా పార్టీలో పనిచేయడం కోసం ప్రోత్సహించారని అందులో భాగంగానే తన కుమారుడు గడ్డం స్వామి పార్టీ పూర్తి కాలం కార్యకర్తగా పని చేస్తున్నారని అన్నారు. దేశంలో రోజురోజుకీ అసమానతలు పెరిగిపోతున్నాయని, కార్పొరేట్ శక్తులు దోపిడీ పెరిగిందని,మతతత్వ శక్తులు మతం పేరుతో కులం పేరుతో ప్రజల మధ్య చిచ్చు పెడుతున్నాయని అన్నారు. ప్రజా సమస్యలపై ప్రజలను సమీకరించి పోరాటాలు నిర్వహించడమే మహాలక్ష్మికి మనం ఇచ్చే ఘన నివాళి అన్నారు.ఇంకా పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు ఎర్రంశెట్టి వెంకట రామారావు, డి సీతాలక్ష్మి,పార్టీ సీనియర్ నాయకులు నాదెళ్ల లీలావతి లు మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ కమిటీ సభ్యులు ఎన్ నాగరాజు కుంజా శ్రీనివాస్, ఉస్తేల జ్యోతి, ఎస్ భూపేంద్ర అజయ్ కుమార్ రాఘవయ్య పార్టీ సీనియర్ నాయకులు ఎం వి ఎస్ నారాయణ, సుబ్బలక్ష్మి, మురళీ, శాఖా కార్యదర్శులు డి రామకృష్ణ, కాకా రమణ, జి నాగలక్ష్మి, జి ఝాన్సీ, వై పూర్ణిమ దేవి, కొరసా రవి, కే రవీందర్ గడ్డం చందు వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# నేతాజీ యువజన సంఘం కార్యాలయంలో నూతనోత్సాహం

### హ్యాపీ న్యూ ఇయర్ అంటూ హోరెత్తిన కార్యాలయం

### కేక్ కటింగ్, టపాసుల మోతలు, మాస్ డాన్స్‌ల మధ్య వేడుకలు



**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్) –** నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో టపాసుల మోతలు, కేక్ కటింగ్, మాస్ డాన్సులతో 'హ్యాపీ న్యూ ఇయర్' అంటూ హోరెత్తించారు. గురువారం పాల్వంచ పట్టణ పరిధి వనమా కాలనీలోని నేతాజీ యువజన సంఘం కార్యాలయంలో 2026 సంవత్సరానికి స్వాగతం పలుకుతూ ఆ సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా ఎస్.జె.కె. అహ్మద్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కొత్త సంవత్సరంలో ప్రతి ఇల్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని అన్నారు. ఈ కొత్త సంవత్సరం ప్రతి ఒక్కరి జీవితంలో కొత్త వెలుగులు నింపాలన్నారు. ప్రతి ఒక్కరు అనుకున్న పనులన్నీ విజయవంతం కావాలని, పంటలు సమృద్ధిగా పండాలని, రైతులు సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. యువత తమ లక్ష్యాలను చేరువయ్యే దిశగా ఈ కొత్త సంవత్సరంలో కొత్త ప్రణాళికలను సిద్ధం చేసుకుని తమ లక్ష్యాన్ని సాధించాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి వేములకొండలరావు, సభ్యులు సయ్యద్ నుమాన్, సయ్యద్ అంజద్, జిల్లేపల్లి స్టాలిన్, పావురాల ప్రసాద్, ఎం. సంతోష్, సునీల్, సిద్దారెడ్డి, వేలాద్రి పాల్గొన్నారు.

# నూతన సంవత్సర కానుకగా బెంచీల వితరణ



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్) –** ఐటిడిఏ ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాల పాల్వంచ బొల్లేరు గూడెం పాఠశాలకు నవభారత్ ఎనర్జీ ఇండియా లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో విద్యార్థులకు 30 బెంచీలను డొనేట్ చేయడం జరిగినది. గురువారం జరిగిన కార్యక్రమంలో జిల్లా విద్యాదికారి నాగలక్ష్మి చేతుల మీదుగా ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాల పాల్వంచ బొల్లేరు గూడెం నకు అందజేయడం జరిగింది. గిరిజన విద్యార్థులైనటువంటి బాలికలు చదువుకునే విధంగా విద్యార్థులకు విద్యా బోధనకు అవసరమైన బెంచ్ లను డొనేట్ చేసినందుకుగాను నవ భారత్ యాజమాన్యానికి పాఠశాల తరపున ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ, పాఠశాల పిడి నగేష్, డి ఇ ఒ చేతుల మీదుగా 30 బెంచ్ లను అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా నవభారత్ యాజమాన్యానికి పాఠశాల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది. పాల్వంచ మండలంలోని వివిధ పాఠశాలల్లో నవభారత్ వెంచర్స్ వాళ్లు విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నందుకు వారిని కొనియాడడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తపరుస్తూ తమ పాఠశాలకు 30 బెంచీలు వితరణ చేసిన నవభారతి యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాలకు బెంచీలు వచ్చే విధంగా కృషి చేసినటువంటి పిడి నగేష్‌ని విద్యార్థులు, ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించడం జరిగింది.

## ఏఐటియుసి ఆద్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ



**ఇల్లందు ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూస్)–**ఎఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ గుర్తింపు సంఘం ఆద్వర్యంలో గురువారం నూతన సంవత్సర క్యాలెండర్ ను అవిష్కరించారు. ఇల్లందు ఏరియాలో గల జెకెఓసి, సివిల్ డిపార్ట్మెంట్, కొయగూడె ఓసి, ఎస్ అండ్ పిసి, ఏరియా స్టోర్స్, ఏరియా వర్క్ షాప్ ,జీఎం కార్యాలయంలలో ఈ నూతన సంవత్సర గోడ పత్రిక లను మరియు ప్యాకేట్ క్యాలెండర్ లను డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ కార్మికుల ను కలసి క్యాలెండర్ ఆవిష్కరణ అనంతరం కార్మికులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. కొత్త సంవత్సరంలో కొత్త అవకాశాలు, కొత్త ఆశలు, సరికొత్త ఆనందాలు ఉండాలని, జీవితం సంతోషంగా ఉండాలని, నవ్వులతో నిండిపోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామని అన్నారు. సింగరేణి మనుగడకు ప్రతి కార్మికుడు కృషి చేయాలని నిర్దేశించిన లక్ష్యాన్ని సాదించేందుకు సింగరేణిని కాపుకొవడానికి పంనరంకితం కావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో ఆఫీస్ బేరర్స్ కొంగర వేంకటేశ్వర్లు, బానొత్ బాలాజీ, కొరిమి సుందర్, ఫిట్ కార్యదర్శులు నాదెండ్ల శ్రీనివాస్ రెడ్డి, దాట్ల వేంకటేశ్వర్లు, వి జయరాజ్, కలవల సిద్ధార్ద్, జక్కుల శ్రీనివాస్, పి యుగేందర్ ,నూనావత్ లచ్చిరామ్, మాలొత్ హరిసింగ్, నూనె శ్రీనివాస్, చాంద్ పాష,సర్వర్ ,చిక్కా శ్రీనివాస్ ,సింధు, పద్మా,తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానం ఆరోగ్యానికి శ్రేయస్కరం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) :** ధ్యానం ఆరోగ్యానికి శ్రేయస్కరమని పిరమిడ్ ధ్యానం సంస్కార కర్త గణేష్ మహారాజ్ టేకులపల్లి మండలంలోని రావులపాడులో గురువారం అభిప్రాయం వ్యక్తం చేశారు. టేకులపల్లి మండలం రావులపాడు గ్రామంలో బ్రహ్మర్షి పత్రీజీ దివ్య ఆశీస్సులతో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని, ధ్యానయాగం విజయోత్సవంలో భాగంగా, గణేష్ మహారాజ్ మాట్లాడుతూ, మండలంలో ఉన్నటువంటి అనేకమంది, రావులపాడు గ్రామంలో వడ్డె అప్పారావు రాధా దంపతులపొలంలో, ఏర్పాటుచేసిన పిరమిడ్ లో ,ధ్యానం చేసి అందరూ సంతోషం వ్యక్తం చేశారు. ఎంతో అహ్లాదకరమైన వాతావరణంలో పిరమిడ్ ఏర్పాటు చేయడం, ఎంతో విశేషమని, అందరూ కొనియాడారు .మండలంలో ఉన్నటువంటి ప్రతి ఒక్కరూ భాగస్వాములై, ధ్యానం చేస్తూ వారి, వారి ఆరోగ్యాన్ని, జ్ఞానాన్ని ఇంకా, రెట్టింపు ఉత్సాహంతో ,అందరూ ఆనందంగా ఉండాలని కొనియాడారు .ఈ కార్యక్రమంలో చేతుల. భద్రయ్య , చేతుల .వెంకటేశ్వర్లు , నెల్లూరు సత్యం , ధరవత్ బిచ్చ, జాలాది కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రకళకు ఘన సన్మానం



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఆదివాసి కాంగ్రెస్ వైస్ చైర్మన్ పూనెం చంద్రకళను అధిష్టానం నియమించడంతో గురువారం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య దేవా నాయక్, మహిళా మండల అధ్యక్షురాలు కోరం మహాలక్ష్మి, జిల్లా మహిళా ఉప అధ్యక్షురాలు బండ్ల రజిని, జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ రసమల్ల నరసయ్య, జిల్లా ఎస్సీ సెల్ ఉప అధ్యక్షులు ఎనగంటి అర్జున్ రావు, పెగలపాడు సర్పంచ్ కోరం హనుమంతు, బోడ సరిత, సుగుణ, రఫియా బేగం, పోడెం సుమలత, గుమ్మడి శశికళ, దొడ్డ రామయ్య, భూక్య రవీందర్ సింగ్, భూక్య గాంధీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ ముసుగులో మద్యం దందా

## జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) -** కొత్తగూడెం కార్పొరేషన్ ముసుగులో మద్యం దందాకు తెరలేపారని జై భీమ్ రావు భారత్ పార్టీ(జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ విమర్శించారు.గురువారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. కొత్తగూడెం కార్పొరేషన్ అయితే అభివృద్ధి జరుగుతుందని పెద్ద ఎత్తున నిధులను తీసుకువచ్చి అభివృద్ధి చేస్తామని ప్రగల్భాలు పలికారని, కాని ఆవిధంగా ఎలాంటి చర్యలు తీసుకోక పోవడం విచారకరమన్నారు. కార్పొరేషన్ పరిధిలో గతంలో ఎన్నడూ లేనివిధంగా కొత్తగూడెం పట్టణంలో రెండు లిక్కర్ మార్ట్ షాపులను, పాల్వంచ పట్టణంలో ఒకటి లిక్కర్ మార్ట్ షాపులను ప్రారంభించారన్నారు. సుజాతనగర్ లో జాతీయ ప్రధాన రహదారి పక్కన నాలుగు వైన్ షాపులను ఏర్పాటుచేసి యదేచ్ఛగా మద్యం దందాకు తెరలేపారని వ్యాఖ్యానించారు. కార్పొరేషన్ ఏర్పాటు అయితే నాలుగు పరిశ్రమలు వచ్చి యువతకు ఉద్యోగాలు వస్తాయనుకుంటే పరిశ్రమలు రాకుండా వైన్ షాపులు,లిక్కర్ మార్ట్ లు వచ్చాయని దెప్పిపొడిచారు. కార్పొరేషన్ ముసుగులో విచ్చలవిడిగా మద్యం అందుబాటులోకి రావడం వల్ల యువత పెడదారి పట్టే అవకాశం ఉందని,అభివృద్ధి అంటే మద్యం అమ్మకాలు కాదని,ప్రభుత్వం మద్యం అమ్మకాలపై పునరాలోచన చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంధం మల్లికార్జునరావు, నియోజకవర్గ అధ్యక్షుడు నాగుల రవికుమార్, గజ్జల శంకర్, ప్రమోద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా తెదేపా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు





మహిళా విభాగం నుంచి కేక్ కట్ చేసిన మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలొ తెలుగుదేశం పార్టీ ఉమ్మడి జిల్లా నాయకులు ఆరెం రామయ్య,ఎన్మూర్ మాజీ ఎంపీపీ ఆరెం వరలక్ష్మి దంపతులు పాల్గొన్నారు.ఎన్టీఆర్ విగ్రహానికి నివాళులర్పించిన అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కేక్ ను తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం నుంచి వరలక్ష్మి కట్ చేసారు.ఈ కార్యక్రమంలో మేకల సత్యవతి,రంగిచెట్టి మంగమ్మ, తాడిచెట్టి స్వాతి, లావణ్య,కామ అనిత, ఝాన్సీ,స్వరూప తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలుకేక్ కత్తిరించి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేత వెంకటరెడ్డి






**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్)** మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలను ఘనంగా నిర్వహించారు.మండల కేంద్రంలోని నవోదయ ఏజెన్సీస్ వ్యాపార సముదాయ ప్రాంగణం వద్దకు పలు గ్రామాల నుంచి వచ్చిన నాయకులు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకటరెడ్డిని కలసి శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నాయకులు ఏర్పాటు చేసిన కేకును వెంకటరెడ్డి కత్తిరించి పార్టీ నాయకులకు పంచారు.పార్టీ నాయకులు,మండల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త సంవత్సరంలొ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో ఉండాలని వెంకటరెడ్డి ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలోత్ మంగీలాల్ నాయక్,మాజీ ఎంపీటీసీ దుద్దుకూరి మధుసూదన్ రావు,మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు కంచర్ల హరీష్,సొసైటీ మాజీ డైరెక్టర్ కళ్యాణపు నరేష్,మండల నాయకులు దుద్దుకూరి సుమంత్,ధారావత్ రాంబాబు,గాదే కృష్ణయ్య,జవ్వాజి వీరరాఘవులు,చింతకాయల శ్రీనివాసరావు,ఎండపల్లి చిట్టిబాబు,సాయిల కృష్ణయ్య, మాడుగుల నాగరాజు,ముదిగొండ వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్.సి.యం.చర్చిలో ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండలంలోని సులానగర్ ఆర్.సి.యం చర్చిలో నూతన సంవత్సర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించినట్లు తెలిపారు. రెవరెండ్ ఫాదర్ మార్నేని .అర్లయ్య ప్రత్యేక ప్రార్థనలు చేశారు.కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు నాట్యం చేస్తూ అలరించారు. యువతి, యువకులు క్రైస్తవ భక్తి గీతాలను ఆలపించారు.ఈ క్రిస్మస్ వేడుకల్లో ఆర్.సి.యం చర్చ్ సభ్యులు, అంతోటి నాగేశ్వరరావు, ఉండేటి బసవయ్య, కొప్పుల ఫ్రాన్సిస్, బల్లె సురేష్, కర్లపూడి సునీల్, సామ్యూల్, చింతమల్ల రాజు, అంతోటి రాకేష్ , చింతమల్ల .వీరస్వామి, చోటు, శశి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.





# యువత క్రీడల్లో రాణించాలి

## కాచనపల్లి సర్పంచ్ జర్పుల కిషన్



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్) -** ఏజెన్సీ ప్రాంతంలోని యువత క్రీడల్లో రాణించాలని కాచనపల్లి సర్పంచ్ జర్పుల కిషన్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని కాచనపల్లి లో గత మూడు రోజులుగా గ్రామపంచాయతీ స్థాయి వాలీబాల్, కబడ్డీ, క్రికెట్ పోటీలను నిర్వహించారు. గెలుపొందిన క్రీడాకారులకు గురువారం బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి శారీరక దారుఢ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని యువత క్రీడలపై దృష్టి సారించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాచనపల్లి గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ అశోక్ కుమార్, గ్రామ పెద్దలు పూణెం రంగయ్య, అటికం శేఖర్, రామ్ దాస్, ఎనగంటి లాజర్, చిరంజీవి, అటికం నాగేశ్వరరావు, బాలు, బుర్ర వెంకన్న, మాలోత్ శ్రీను, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందు ఏరియా డిసెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి 51 శాతం



**ఇల్లందు ఆర్ సీ, సూర్య (మేజర్ న్యూస్) -** ఇల్లందు ఏరియా డిసెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి 51 శాతం వెలికి తీయడం జరిగిందని ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ వి కృష్ణయ్య తెలిపారు.ఇల్లందు ఏరియా జిఎం కార్యాలయంలో ఈ రోజు ఏర్పాటుచేసిన సమీక్షా సమావేశంలో డిసెంబర్ నెల బొగ్గు ఉత్పత్తి, ఉత్పాదకత వివరాలను ఆయన తెలిపారు. డిసెంబర్-2025 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 5.30 లక్షల టన్నులకు గాను 2.71 లక్షల టన్నుల బొగ్గు తీసి మొత్తం 51 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 1.56 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా మరియు ఆర్.సి.హెచ్.పి ద్వారా 1.13, ఇల్లందు ఏరియా లో మొత్తం 2.26 లక్షల టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగిందనీ ఇల్లందు ఏరియాకు కేటం చిన వార్షిక బొగ్గు లక్ష్యం 34.13 లక్షల టన్నులకు గాను 19.25 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 56 % ఉన్నాము. రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు మరియు ఉద్యోగులకు జి.యం ప్రత్యేకం అభినందనలు తెలిపారు.

# అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు



**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) -** నూతన సంవత్సరం సందర్భంగా గురువారం మణుగూరు రేణుక అక్షర మహిళా మండలి కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యక్షురాలు పూనెం సరోజ కేక్ ను కట్ చేశారు.అనంతరం ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అలాగే మిఠాయిలు పంచారు. నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో..ఆయురారోగ్యాలతో హాయిగా ఉండాలని సభ్యులు ఆకాంక్షించారు.కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకురాలు ఎం డి షబానా,కోరి శ్యామల, బొడ్డు సౌజన్య, రెడ్డిబోయిన రేణుక, దేరంగుల సుజాత, కన్నాపురం వసంత,డాకూరి సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

## న్యూ ఇయర్ వేడుకల్లో ఉప సర్పంచ్ సురేష్



**మణుగూరు రూరల్ ,సూర్య(మేజర్ న్యూస్)** మండలంలోని సమితి సింగారం గ్రామపంచాయతీ, అశోక్ నగర్ 16వ వార్డు లోని బైబిల్ మిషను ప్రార్థన మందిరం లో పాస్టర్ రేవ.బి. విజ్ఞాన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో సమితి సింగారం పంచాయతీ ఉప సర్పంచ్ గాండ్ల సురేష్ పాల్గొన్నారు. సంఘ సేవకులకు మరియు సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో గల ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.కార్యక్రమంలో16వ వార్డు సభ్యులు బానోతు గణేష్ పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం 02 జనవరి 2026

# నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలి...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**-నూతన సంవత్సరపు వేడుకలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్**

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరికి మంచి జరగాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.గురువారం కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో రెవెన్యూ, కలెక్టరేట్ సిబ్బంది, వివిధ శాఖల అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. రెవెన్యూ సంఘం, ఇతర అధికారుల ఆధ్వర్యంలో నూతన సంవత్సరం సందర్భంగా కలెక్టర్ కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి టి.ఎన్.జి.ఓ., టి.జి.ఓ., తహసిల్దార్ సంఘం, పంచాయతీ కార్యదర్శుల సంఘాలకు చెందిన సంఘాల క్యాలెండర్, డైరీలను ఆవిష్కరించారు. నూతన సంవత్సరం సందర్భంగా శుభాకాంక్షలు తెలుపడానికి వచ్చిన వివిధ వర్గాలకు చెందిన అధికారులు, సిబ్బంది నుంచి కలెక్టర్ కేవలం నోట్ బుక్స్, పెన్స్, చదువుకునే పిల్లలకు అవసరమయ్యే స్టేషనరీ వస్తువులు మాత్రమే తీసుకున్నారు. ఖమ్మం బాల సదనంకు చెందిన పిల్లలు, ఎస్సి, బీసీ,







మైనారిటీ గురుకులాల పిల్లలు జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లలు సొంతంగా తయారు చేసిన గ్రీటింగ్ కార్డులను కలెక్టర్ పరిశీలించి వారిని అభినందించారు.అదనపు కలెక్టర్లు, డిఆర్ఓ, చాంబర్ ఆఫ్ కామర్స్ కమీటీ, బ్రహ్మకుమారీలు, జూబ్లీ క్లబ్ కమిటీ, రైస్ మిల్స్ అసోసియేషన్, పోలీస్ శాఖ, ఉన్నతాధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కలెక్టర్ ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో ప్రతి





ఒక్కరికి మంచి జరగాలని, నూతనంగా ఎంపికైన సర్పంచులు, వార్డు సభ్యులు ఆధ్వర్యంలో గ్రామ పాలన బాగుండాలని, నూతన సంవత్సరంలో ఖమ్మం నగర వ్యాప్తంగా రోడ్డు పనులు, వివిధ అభివృద్ధి పనులు పూర్తి కావాలని, అభివృద్ధిలో దూసుకు పోవాలని అన్నారు. నూతన సంవత్సరంలో జిల్లా సర్వతోముఖాభివృద్ధితో ఆదర్శంగా నిలుస్తుందని కలెక్టర్ ఆకాంక్షించారు.































గురువారం నూతన సంవత్సరం పురస్కరించుకుని పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ

# పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

భవిష్యత్తులో ఎదురైయ్యే సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ కొత్త ఉత్సాహంతో ముందుకు సాగాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఆకాంక్షించారు. నూతన సంవత్సర వేడుకలను సీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పోలీస్ శాఖ తరపున పోలీస్ సిబ్బందికి, హెూంగార్డ్, ప్రజలందరికీ ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ...శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీస్ యంత్రాంగం చేసిన సమిష్టి కృషి ఫలితమే నేడు సంతోషకరమైన వాతావరణంలో వేడుకలు జరుపుకుంటానమని అన్నారు.సమాజ శ్రేయస్సు కోసం జిల్లా పోలీసు యంత్రాంగం ఇదే స్ఫూర్తితో ముందుకు సాగలని సూచించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ లా %ఽ% ఆర్డర్ ప్రసాద్ రావు అడిషనల్ డీసీపీ అడ్మిన్ రామానుజం, ఏసీపీలు, అర్ఐలు, సిఐలు, ఎస్సైలు, పోలీస్ కమిషనర్ కార్యాలయ మినిస్ట్రీయల్ స్టాఫ్, పాల్గొన్నారు.





# రైతులకు సరిపడా యూరియా నిల్వలు...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**
**-జిల్లాలో అందుబాటులో 13 వేల 453 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్,-యూరియా కొరత ఉంది అనే దుష్ప్రచారాలను రైతులు నమ్మవద్దు, -యూరియా స్టాక్ పై పత్రిక ప్రకటన విడుదల చేసిన జిల్లా కలెక్టర్**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
సాగు చేసే రైతులకు సరిపడా యూరియా స్టాక్ జిల్లాలో అందుబాటులో ఉందని, రైతులు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.రైతులకు సకాలంలో యూరియా పంపిణీ చేసేందుకు అన్ని మండలాల్లో సమగ్ర చర్యలు చేపట్టామని, మార్క్ ఫెడ్ ద్వారా యూరియా నిల్వలను ప్యాక్స్ (ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు), ప్రైవేట్ డీలర్లకు అందుబాటులోకి తీసుకురావడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని అన్నారు. ప్రస్తుతం మన ఖమ్మం జిల్లాలో 13 వేల 453 మెట్రిక్ టన్నుల యూరియా స్టాక్ అందుబాటులో ఉందని, ఇప్పటివరకు రైతులకు 22 వేల 472 మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసినట్లు కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ సంబంధిత అంశాలలో రైతులు ఎటువంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, జిల్లా యంత్రాగం, జిల్లా వ్యవసాయశాఖ యూరియా సరఫరాను నిరంతరం పర్యవేక్షిస్తోందని, ఎటువంటి సమస్యలు ఉన్నా, మీ మండల వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారి ద ృష్టికి తీసుకుని రావాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

## -సియం ఎ.రేవంత్ రెడ్డి

**ఖమ్మం (సూర్య బ్యూరో):**
జర్నలిస్టుల సంక్షేమానికి తాము కట్టుబడి ఉన్నామని, తన పరిధిలో పరిష్కారమయ్యే సమస్యలను తన ద ృష్టికి తెస్తే తప్పకుండా వాటిని పరిష్కరిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి భరోసా ఇచ్చారు. గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) ప్రతినిధి బ ృందం సచివాలయంలో సియంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది. అలాగే యూనియన్ రూపొందించిన 2026 మీడియా డైరీని ఆయన చేతుల మీదుగా ఆవిష్కరింపజేసింది. ఈ సందరరేలో జర్నలిస్టులకు నూతన సంవత్సర కానుకగా సంక్షేమ పథకాలు అందించాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ ముఖ్యమంత్రిని కోరగా, ఆయన పై విధంగా స్పందించారు. ముఖ్యమంత్రిని కలిసిన వారిలో ఐజేయు మాజీ అధ్యక్షులు దేవులపల్లి అమర్, టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ, ఐజేయు కార్యదర్శి వై.నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కె. సత్యనారాయణ, రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి కల్కూరి రాములు, కార్యదర్శులు వి.యాదగిరి, కె. శ్రీకాంత్ రెడ్డి, కోశాధికారి యం. వెంకట్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. కిరణ్ కుమార్, అజిత, చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్షులు



యూసుఫ్ బాబు, ఫోటో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.ఎన్. హరి, ఉర్దూ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి గౌస్ మోహియుద్దీన్, వీడియో జర్నలిస్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి హరీష్ లు ఉన్నారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ, గ ృహనిర్మాణ, సమాచార మరియు పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని యూనియన్ ప్రతినిధి బ ృందం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపింది.

**సీయంకు శుభాకాంక్షలు తెలిపిన శ్రీనివాస్ రెడ్డి**
తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి గురువారం నాడు సచివాలయంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# కార్పెంటర్స్ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

## - నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
సంబాని నగర్ ప్రాంతంలో మినీ ఫంక్షన్ హాల్ నందు జరిగిన ఖమ్మం నగర కార్పెంటర్స్ అసోసియేషన్ సమావేశంలో 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి , రాష్ట్ర ఓబిసి ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహారావు , జిల్లా లేబర్ ఆఫీసర్ విజయ్ కుమార్ రెడ్డి , నగర ఓబిసి అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ ,,కేకేసి అధ్యక్షులు విప్లవ్ కుమార్ పటేల్ లుకార్పెంటర్ అసోసియేషన్ బాధ్యులు తో కలిసి ఆవిష్కరించారు . ఈ సందరరేగా విచ్చేసిన వక్తలు మాట్లాడుతూ 2008 లో ఏర్పాటు చేసిన సంఘం ఇంతింతై వటుడింతై అన్నట్టు గా మహా వ ృక్షంలా నిలిచిందని , దానికి ప్రధాన కారణం ఐక్యత , సమష్టి క ృషి అని అభినందించారు . దీపక్ చౌదరి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని , మంత్రి సహాయ సహకారాలతో మరింత అభివ ృద్ధి పరుస్తామని అన్నారు . వడ్డేబోయిన నరసింహారావు మాట్లాడుతూ ఈ సంఘ ఆవిరావేం నుండి వెన్నంటే ఉన్నానని , రానున్న రోజుల్లో మంత్రి చొరవతో శాశ్వత భవన నిర్మాణం జరిగేలా చూస్తానని అన్నారు . నగర ఓబీసీ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్ మాట్లాడుతూ మీ సమస్యల పై మీరు మంత్రి కి ఇచ్చిన మెమొరాండం లోని అంశాలను వెంటనే పరిష్కరించాల్సింది గా గౌరవ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు అధికారులకు ఆదేశాలు ఇచ్చారని , మంత్రి చొరవ తో వారి అండ దండలతో మీ సంఘ సిల్వర్ జూబ్లీ వేడుకలు మీ స్వంత భవనంలోనే జరిగే విధంగా ఉంటుందని తెలిపారు . దానికోసం కాంగ్రెస్ పార్టీ పెద్దలు నిరంతర పర్యవేక్షణ చేస్తారని అన్నారు . లేబర్ ఆఫీసర్ విజయ భాస్కర్ రెడ్డి , కార్పొరేటర్ చామకూరి వెంకన్న మాట్లాడుతూ చేతి వ ృతి పని చేసే వారి కోసం గతం లో ఉన్న సంక్షేమ పథకాలను ఈ ప్రభుత్వం రెట్టింపు చేసిందని , ప్రమాదం జరిగినా , దురద ృష్టవశాత్తు మరణించిన వారం లోపే వారికి ప్రభుత్వం ఆర్ధిక సాయం అందచేస్తుందని సంఘ నాయకులు ఎప్పటికప్పుడు వాటిని ఉపయోగించుకోవాలని కోరారు . అనంతరం నూతన కమిటీ అధ్యక్షులు పాలడుగు నాగేశ్వరరావు , ప్రధానకార్యదర్శి పాలకి వెంకటాచారి , కోశాధికారి రామడుగు శివనాగేశ్వర్రావు ల చేత ప్రమాణ స్వీకారం చేయించారు . ఈ కార్యక్రమం బాణాల వీరబ్రహ్మాచారి అధ్యక్షతన జరిగింది . ప్రధాన కార్యదర్శి సోమా నాగరాజ కుమార్ , గౌరవ సలహాదారులు మరియు సంఘ పెద్దలు , నాయకులు , కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# ప్లాస్టిక్ ఫ్రీ బ్యాగ్స్ పంపిణీ



**ఖమ్మం టౌన్ సూర్య న్యూస్:**
ప్లాస్టిక్ మహమ్మారి నుండి భవిష్యత్ తరాలను కాపాడేందుకు ఖమ్మం కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్లాస్టిక్ ఫ్రీ బ్యాగులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా గురువారం ఖమ్మం నగరం బేబీ మూన్ రెసిడెన్షియల్ స్కూల్ వద్ద ఉన్న వినాయక బుక్ స్టాల్ లో జవాన్ రమేష్ ప్లాస్టిక్ ఫ్రీ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ కమిషనర్ ఆదేశాల మేరకు ప్లాస్టిక్ ఫ్రీ బ్యాగులను పంపిణీ చేస్తున్నామని తెలిపారు. పర్యావరణానికి ఎటువంటి హాని చేయని ప్లాస్టిక్ బ్యాగులను వినియోగించాలన్నారు. చిరు వ్యాపారాలు చేస్తూ ప్లాస్టిక్ బ్యాగులను వినియోగిస్తున్న వ్యాపారస్తులను ప్లాస్టిక్ బ్యాగులు వాడకం పట్ల ఏర్పడుతున్న విషపరిణామాలు, కలుగుతున్న దుష్పలితాలను వివరిస్తూ వారిని చైతన్య పరిచారు. కేఎంసి ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న ప్లాస్టిక్ ఫ్రీ బ్యాగులు మూడు నెలలలో భూమిలో కలిసిపోతాయని వాటి వల్ల ఎటువంటి చెడు ప్రభావం సంభవించదని తప్పనిసరిగా ప్లాస్టిక్ ఫ్రీ బ్యాగులనే వాడాలని చెప్పారు. భూమిలో కరగని ప్లాస్టిక్ బ్యాగులు వినియోగించడం వల్ల భవిష్యత్ తరాలు ప్రశ్నార్ధకంగా మారతాయని ఎట్టి పరిస్థితులలో దుష్పలితాలు నిస్తున్న బ్యాగులను వాడవద్దని అవగాహన కల్పించారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన డాక్టర్ తుమ్మల యుగంధర్



**ఖమ్మం సూర్య బ్యూరో :**
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని డాక్టర్ తుమ్మల యుగంధర్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందరరేగా నూతన సంవత్సర శుభాకాంక్షలను ముఖ్య మంత్రికి తెలియజేశారు.రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడు తున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాలు విజయవంతంగా కొనసాగాలని ఆకాంక్షించారు. సీఎం రేవంత్ రెడ్డి కూడా డాక్టర్ తుమ్మల యుగంధర్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింత చురుకుగా పాల్గొనాలని సూచించారు.ఈ భేటీ స్నేహపూర్వక వాతావరణంలో సాగింది.

# బిలీఫ్ హాస్పిటల్ ఎం.డి ఎం. రమా జ్యోతికి శుభాకాంక్షలు తెలిపిన తీగలబంజర ప్రజాప్రతినిధులు



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**
ఖమ్మం పట్టణంలోని బిలీఫ్ హాస్పిటల్ ఎం.డి ఎం. రమా జ్యోతిని తీగలబంజారా గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఫోట్ల శ్రీను, మాజీ జెడ్పిటిసి సభ్యులు కోట్ల కవిత,గ్రామసర్పంచ్ నూనవత్ శ్రీను,ఉపసర్పంచ్ ముతనబోయిన లెనిన్ రామ జ్యోతిని గురువారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బిలీఫ్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ మరియు లీఫ్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ శ్రీమతి ఎం.రమా జ్యోతి తో కొంత చేపు తన ఛాంబర్ లో మాట్లాడారు.గ్రామంతో ఆమెకున్న అనుబంధాన్ని గుర్తు చేస్తూ అభివ ృద్ధికి తన వంతు క ృషి చేస్తానని అన్నారు.ఈ సందరరేగా నూతన సర్పంచ్ నునావత్ శీను ఉపసర్పంచ్ నన్ను అభినందిస్తూ ప్రజా సేవలో చురుగ్గా ఉంటూ గ్రామాభివ ృద్ధికి తోడ్పడాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు ముఖ్య నాయకులు సోమ శేఖర్, ఉప్పు ఎల్లప్ప, రాము, ఏడు కొండలు, నానక, నాగ,పోట్ల నరసింహ రావు, వీరా చారి, నాగ చారి, మోసిన్, షబ్బు, అబ్దుల్, నసీర్,పాషా, ఫయాజ్ మరియు స్థానికులు బిలీఫ్ ఏం డి జ్యోతికి పుష్పగుఛరే అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

# సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే

సత్తుపల్లి సూర్య దినపత్రిక.

జనవరి





సత్తుపల్లి నియోజకవర్గం ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన సత్తుపల్లి నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా. ద యానంద్. ఎమ్మెల్యే నివాసం లో సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాగమయి డాక్టర్ మట్టా. దయానంద్ నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలియజేసిన సత్తుపల్లి నియోజకవర్గ అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు ఉద్యోగులు ప్రముఖులు మరియు సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళా యూత్. ఎన్ ఎస్ యు ఐ నాయకులు సేవా సంఘాలు.పాల్గొన్నారు.

# గ్రీటింగ్ కార్డ్స్ పై అందమైన బొమ్మలను చిత్రీకరించిన వసతి గృహ విద్యార్థినులను అభినందించిన

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్ఠాత్మకంగా పంపిణీ చేసిన గ్రీటింగ్ కార్డ్స్ పై షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ కళాశాల వసతి గృహం (ఏ) విద్యార్థినులు అందమైన బొమ్మలను చిత్రీకరించారు.వాటి ద్వారా ఖమ్మం జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఎస్సీ.డి.డి కళాశాల బాలికల వసతిగృహము "ఏ" ఖమ్మం విద్యార్థినులు అందమైన చిత్రాలను గీయడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్సీ.డి.డి (ఎఫ్ ఏ.సి) ఎం.డి.అబ్దుల్ రవూఫ్,సత్తుపల్లి ఏ.ఎస్సీ.డి.డి (ఎఫ్. ఏ.సి) మెట్టు వీరన్న , వసతి గృహ సంక్షేమ అధికారి బరిగెల.సునీత తదితరులు పాల్గొన్నారు.

# మందుబాబుల హంగామాలకు అడ్డుకట్ట

## – డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టిన వీఎం బంజర్ పోలీసులు

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....



వీఎం బంజర్ పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. సిఐ ముత్తి లింగం ఆదేశాలతో ఎస్ ఐ కె. వెంకటేష్ ఆధ్వర్యంలో తన సిబ్బందితో డిసెంబర్ 31 రాత్రి డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీ చేశారు. నూతన సంవత్సర వేడుకల్లో పెనుబల్లి మండ లంలో శాంతి భద్రతల దృష్ట్యా విం బంజర్ రింగ్ సెంటర్లో, లంకపల్లి, ఇతర ప్రదేశాలలో పోలీస్ నిఘా ఏర్పాటు చేశారు. నాలుగు రోడ్డుల కూడలిలో వాహనాలు ఆపి డ్రైవర్ లను బ్రీత్ ఆనలైజర్ తో తనిఖీ చేశారు. నూతన సంవత్సర వేడుకలకు ముందస్తు చర్యల్లో భాగంగా హెచ్చరికలు జారీ చేస్తూ మందుబాబుల హంగామా..అత్యుత్సాహాలకు వీఎం బంజర్ పోలీసులు అడ్డుకట్ట వేసి ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నివారించారు. ఈ సందర్భంగా వీఎం పోలీసు శాఖ సిబ్బందిని పలువురు అభినందనలు తెలిపారు.

# ఖమ్మం జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్





ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

ఖమ్మం జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ ఆధ్వర్యంలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి ఘనంగా జరుపుకున్న నూతన సంవత్సర వేడుకలు...

జిల్లా బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ కన్వీనర్ ములకలపల్లి సంగమేశ్వరరావు నూతన సంవత్సర కార్యాచరణలో భాగంగా ఖమ్మం బైపాస్ రోడ్డు ఎన్టీఆర్ సర్కిల్ వద్ద బిసి బాయ్స్ హాస్టల్లో విద్యార్థుల సమక్షంలో బి సి టి యు రాష్ట్ర అధ్యక్షులు సుంకర శ్రీనివాసరావు బీసీ ఎస్సీ ఎస్టీ రాష్ట్ర కార్యదర్శి పోడకంటి రాంబాబు (రామాచారి) ,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ నెంబర్ లింగన్నబోయిన లక్ష్మన్ మరియు సలహాదారు గర్దన్ లు నూతన సంవత్సర కేకును కట్ చేసి విద్యార్థులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి బీసీ ఎస్సీ ఎస్టీ 90% నుండి వచ్చిన విద్యార్థులు అన్ని రంగాల్లో ఉన్నతంగా ఎదగాలని ప్రజాస్వామ్యబద్ధంగా రాజ్యాంగబద్ధంగా మనకు రావలసిన అన్ని రంగాల్లో మన వాటా సాధించుకోవడానికి విద్యార్థులు కూడా తల్లిదండ్రులకు జరుగుతున్న విషయాల్ని తెలియజేసి రాజకీయంగా విద్యాపరంగా ఆర్థికపరంగా ఉన్నతంగా ఎదగడానికి విద్యార్థులు బీసీ ఎస్టీ జేఏసీతో కలిసి పనిచేయాలని మీరు పెట్టుకున్న లక్ష్యాన్ని సాధించడానికి కృషి చేయాలని తెలియజేశారు ఈ కార్యక్రమములో గౌరవ సలహాదారులు ఎస్ నాగరాణి జిల్లా కోకన్వీనర్లు ఎలమందల జగదీష్, భానోత్ భద్రు నాయక్, కొర్లపాటి రాఘువులు, దావా ముత్యాలరావు గౌడ్, కటకం వెంకటలక్ష్మి, కమిటీ సభ్యులు-రావుల హనుమంతరావు, కంది రమేష్, అంతోని సురేష్, ఆకారపు కోటేశ్వరరావు, నర్ల శేషయ్య ముదిరాజ్, అనిక నాగేశ్వరావు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# టీజీ టెట్ పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 BNSS అమలు

## -: పోలీస్ కమిషనర్ సునీల్ దత్

ఖమ్మం (సూర్య బ్యూరో):



జనవరి 3 నుండి జనవరి 20 వరకు ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని పరీక్ష కేంద్రాలలో నిర్వహించే టీజీ టెట్పరీక్షల సందర్భంగా అయా పరీక్ష కేంద్రాల వద్ద ఉదయం 7:30 గంటల నుండి సాయంత్రం 6:00 వరకు సెక్షన్ 163 %దీబీూూ% యాక్ట్ -2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నేపథ్యంలో పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు, ర్యాలీలకు, మైకులు, డిజేలతో ఊరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పేర్కొన్నారు. పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరీక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు, వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా పరీక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు తో పాటు ట్రాఫిక్ అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పకడ్బంది చర్యలు తీసుకుంటున్నట్లు తెలి పారు. ఎటువంటి అవాంఛనీయ సంఘ టనలు జరగకుండా చూసేందుకు నిఘా ను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# జనవరి 10న మధిర మున్సిపల్ ఓటర్ల తుది జాబితా

## – మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్

మధిర, సూర్య మేజర్ న్యూస్:





మునిసిపల్ ఎన్నికల నిర్వహం చేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నహాల మొదలుపెట్టిన విషయం తెలిసిందే.ఇప్పటికే మధిర మున్సిపాలిటీలో ఎన్నికల నిర్వహణ కావలసిన ఏర్పాట్లలో అధికారులు నిమగ్నమై ఉన్నారు. దీనిలో భాగంగా జనవరి 01వ తారీఖున పోలింగ్ స్టేషన్ల వారీగా ముసాయిదా ఓటర్ల జాబితాను స్థానిక మున్సిపల్ ఆఫీసులో నోటీస్ బోర్డ్ పై ఉంచినట్లు మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ఓటర్ల జాబితాపై ఎలాంటి అభ్యంతరాలు ఉన్న తెలియజేయవలసిందిగా ఆయన ఓటర్లను కోరారు. మధిర మున్సిపాలిటీలో 22 వార్డులు ఉన్నాయి. మహిళా ఓటర్లు13424, పురుషులు12251, ఇతరులు04 మొత్తం ఓటర్ల సంఖ్య25679 మంది ఓటర్లు వున్నారు. అభ్యంతరాలు అనంతరం జనవరి 10వ తారీఖున తుది ఓటర్ల జాబితాను ప్రకటించనున్నట్లు కమిషనర్ తెలిపారు.

# పెనుబల్లి నూతన తహసీల్దార్ వీర భద్ర నాయక్

## -బాధ్యతలు స్వీకరణ

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....



నూతన సంవత్సరం రోజున పెనుబల్లి మండల నూతన తహసిల్దారిగా వీరభద్రం నాయక్ గురువారం బాధ్యతలను స్వీకరించారు. ఇంత వరకు విధులు నిర్వహించిన తహసిల్దార్ సస్పెండ్ అవడంతో వారి స్థానంలో ఖమ్మం కలెక్టరేట్లో డిప్యూటీ తహసిల్దారుగా పనిచేసిన గుగులోతు వీరభద్ర నాయక్ పెనుబల్లి మండల తహసిల్దార్ గా బాధ్యతలను చేపట్టారు. ఈ సందర్భంగా మండల రెవెన్యూ కార్యాలయ సిబ్బంది నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

### పెనుబల్లి డిటి బదిలీ

పెనుబల్లి మండలం రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ ఉపేంద్రను ఖమ్మం కలెక్టరేట్ కు బదిలీ చేస్తూ ఖమ్మం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఉత్తర్వులు జారీ చేశారు.

రెవెన్యూ కార్యాలయంలో భూభారతి ఆపరేటర్ శీలం లక్ష్మారెడ్డి, సి సి ఎల్ ఎ పనిచేస్తున్న రమేష్ లు బదిలీ అయ్యారు.

## వీరంశెట్టి సీతారాములు ఆధ్వర్యంలో ఘనంగా పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పుట్టినరోజు వేడుకలు





వైరా సూర్య ఆర్సి ::
వైరా లో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ జన్మదిన వేడుకలను పట్టణ నాయకులు వీరం శెట్టి సీతారాములు ఆధ్వర్యంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా కేక్ కట్ చేసిన కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ఆస్ట్రేలియాలో ఉన్న పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ వాట్సప్ వీడియో కాల్ లో శుభాకాంక్షలు తెలపడం జరి.. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు పోదిల హరినాథ్, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ళ గంగారావు మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు పాల్గొన్నారు.ఈసందర్భంగావారుమాట్లాడుతూ...ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా కాంగ్రెస్ పార్టీ క్యాడర్ ను బలోపేతం చేసి పార్టీ అభివృద్ధికి కృషి చేసిన నిస్వార్థ కాంగ్రెస్ నాయకుడు కాంగ్రెస్ పార్టీలో అతను సుదీర ప్రయాణం కొనసాగిస్తున్నారు వారు ఇలానే కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తూ ప్రజా సేవలో ఎప్పుడు ముందుండాలని వారికి ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని ఉన్నతమైన పదవులను అధిరోహించాలని మనసూర్తిగా కోరుకుంటూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని వారికి ప్రత్యేకమైన జన్మదిన శుభాకాంక్షలు... ఈ కార్యక్రమంలో రాంపూడి రోశయ్య, పాలేటి నరసింహారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పమ్మి అశోక్, పల్లపు కొండలు, పణితి శ్రీను, నారపునేనిపల్లి సర్పంచ్ శీలం చంద్రశేఖర్ రెడ్డి, గొల్లపూడి కృష్ణా?రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐవీ నాగేశ్వరరావు, పెద్దపోలు లక్ష్మయ్య, బొర్రా గోవిందరావు, పువ్వాళ్ళ రాము, కొల్లి రమేష్, ఆది ఆనందరావు, కర్నాటి హనుమంతరావు, పోటు మధు, వాడపల్లి రామారావు, మిట్టపల్లి శ్రీనివాసరావు, కొమరనేని కిరణ్, చెరుకూరి కిరణ్, తోటకూర గోపి, ఏదునూరి శ్రీను (బుజ్జి), షేక్ ఖమ్మం మీరా, షేక్ బీబా తోటకూర వీరబాబు, రేచర్ల వెంకటేష్, వాంకుడొతు భిక్యా, షేక్ పందు, నరవనేని బుజ్జి, తడికమళ్ళ నాగేశ్వరావు, కంభంపాటి సత్యనారాయణ, కర్లకంటి రాజా, సత్తెనపల్లి నరసింహారావు, తోటకూర నాగరాజు, చీమల రాకేష్, పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలి

### -ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కాప మురళీకృష్ణ?
### -ఘనంగా పుష్పలత జన్మదిన వేడుకలు
### -నిరుపేద మహిళకు కుట్టు మిషన్ అందజేత



వైరా సూర్య ఆర్సి ::
నూతన సంవత్సరంలో ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలని డాక్టర్ కాప మురళీకృష్ణ? ఆకాంక్షించారు.వైరాలయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ సీనియర్ సభ్యురాలు పదిమల పుష్పలత జన్మదిన వేడుకలు సాయిబాబా మందిరంలో నూతన సంవత్సరంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిరుపేద మహిళ అయినఐదో వార్డుకు చెందిన కుల్లంబికి వైరా లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై. బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఫాస్ట్ డిస్ట్రిక్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ? చేతుల మీదుగా కుట్టు మిషన్ ను గురువారం అందించారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీకృష్ణ? మాట్లాడుతూ జీవన ఉపాధి కోసం కుట్టు శిక్షణలో శిక్షణ పొందిన మహిళలను ఆదుకోవాలని ఉద్దేశంతో లయన్స్ క్లబ్ లో నుండి కుట్టు మిషన్లు గత నాలుగు సంవత్సరాలుగా అందిస్తున్నామని తెలిపారు. ప్రతి మహిళ సద్వినియోగంచేసుకొని కుటుంబ జీవనోపాధికి తోడ్పడాలని పేర్కొన్నారు ఈ నూతన సంవత్సరం 2026లోకి గురువారం నాడు అడుగుపెడుతున్న లయన్స్ క్లబ్ కుటుంబ సభ్యులకు మండల ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త ఏడాది కొత్త ఆశలు కొత్త కోరికలు కొత్త లక్ష్యాలు కొత్త ఆశయాలు కొత్త నిర?యాలు కొత్త వేడుకలు కొత్త ఉత్సాహంతో ప్రజలందరూ కలకాలం ఉండాలని వారు పేర్కొన్నారు ఈ సంవత్సరం ఆనందాలు ప్రతి కుటుంబంలో అభివృద్ధి కాంతులు వెల్లి విరియాలని అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం పదిమల పుష్పలత జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేసి సభ్యులందరూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు జిల్లా విజన్ కోఆర్డినేటర్ ఉoడ్రు శ్యాంబాబు జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు క్లబ్బు మహిళా కోఆర్డినేటర్ మాదినేని సునీతఎల్ సి ఐ ఎఫ్ కోఆర్డినేటర్ చింతలపూడి వెంకటేశ్వరరావు క్లబ్బు వైస్ ప్రెసిడెంట్ రంగా సత్యనారాయణ లయన్స్ క్లబ్ సభ్యులు మాదినేనిదుర్గాప్రసాద్ నల్లమోతు లక్ష్మీనారాయణ సాయిబాబా మందిరం కమిటీ కోశాధికారి లగడపాటి బోస్ తదితరులు పాల్గొన్నారు.

## కర్నాటక మఠాధిపతి పరమ పూజ్య శ్రీ శ్రీ శ్రీ వామనాశ్రమ మహా స్వామీజీ ఖమ్మం లో ప్రముఖ దేవాలయాల సందర్శన

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):
వారణాసి హలదీపూర్ కరా?టక మఠాధిపతి వైశ్యకుల గురువులు పరమపూజ్య శ్రీశ్రీశ్రీ వామనాశ్రమ మహా స్వామీజీ ఖమ్మం పర్యటనలో భాగంగా ప్రముఖ దేవాలయాలను గుట్టల బజారులోని కన్యాకాపరమేశ్వరి దేవీ ఆలయం, గాంధీ చౌక్ లోని శ్రీ షిరిడీ సాయి మందిరాన్నిసందర్శించారు.కాశీలో కుల మూల పీఠం నిర్మాణానికి అనేకమంది ఆర్య వైశ్యులు ఇతోధికంగా భూదానం నిమిత్తం సహకారం అందించడం జరిగింది.సమాజం మరింత శక్తివంతంగా హిందూ ధర్మ రక్షణలో భాగం కావాలని, వైశ్య సమాజం ఆచార వ్యవహారాలు, సంప్రదాయాలు ముందు తరానికి చేరే విధంగా కృషి చేయాలని వామనాశ్రమ మహా స్వామీజీ భక్తులకు ఉపదేశించడం జరిగింది.వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు చెప్పిన ఐదు ఉపదేశాలు ఏమనగా అహింసా, ధర్మం, సత్యం, పరోపకారం, ఆత్మార్పణ ను మరవకుండా ఎల్లప్పుడు పాటించాలని భక్తులకు భోదించడం జరిగింది.ఈ దైవ కార్యక్రమంలో బిజెపి పార్టీ రాష్ట్ర కోశాధికారి దేవకీ వాసుదేవ రావు కన్యాకాపరమేశ్వరి దేవీ ఆలయం ఛైర్మన్ మేళ్లచెరువు వెంకటేశ్వర్లు, కార్యదర్శి దేవత అనిల్ ఉపాధ్యక్షులు గోళ్ళ భాస్కర్ శ్రీ షిరిడీ సాయి మందిరం ఆలయ ఛైర్మన్ వేముల్లపల్లి వెంకటేశ్వర్లు షిరిడీ సాయి భజన మండలి అధ్యక్షులు గన్నవరపు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు



## మధిర డిపో మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన


### - ఆర్.రామయ్య



వైరా సూర్య ఆర్సి ::
గతంలో మధిర డిపో మేనేజర్ గా ఉన్నటువంటి డీ. శంకర్ రావు మియా పూర్ కు బదిలీ పై న వెళ్లడం వలన, నూతన మధిర డిపో మేనేజర్ గా ఆర్. రామయ్య బాధ్యత లు స్వీకరించినారు.ఇట్టి సందర్భంగా నూతన డిపో మేనేజర్ మాట్లాడుతూ ప్రయాణికుల కు ఎటువంటి ఇబ్బంది కలగకుండ బస్సు ల ను నడుపుతూ, మధిర డిపో ను మరింత లాభాల బాట లో కి తీసుకెళ్తానని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగింది.

## వైరాలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

### -ప్రతి ఇంట నూతన సంవత్సర స్వాగత ముగ్గులు





వైరా సూర్య ఆర్సి ::
వైరా పట్టణంలో నూతన సం వత్సర వేడుకలను ప్రజ లు అత్యంత ఘనంగా నిర్వహించుకున్నారు. ఉదయం నుండే దేవాలయాలకు వెళ్లి పూజలు నిర్వహించారు. కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు ప్రతి ఇంటి ముందు నూతన సంవత్స రానికి స్వాగతం పలుకుతూ వివిధ రంగులతో ముగ్గులు వేశారు. ఈ నూతన సంవత్సరం పాడి పంటలతో అన్ని కుటుంబాల్లో నూతన ఉత్సాహంతో వెల్లి విరియాలని అందరి జీవితాల్లో సుఖశాంతులు కలగాలని అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలని ఆయురా రోగ్యాలతో జీవించాలని ప్రత్యేక పూజలు అభిషేకాలు వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు అనంతరం గోత్రనామాలతో పూజలు నిర్వహించారు. తీర్థ ప్రసాదములు స్వీకరించి అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు ఒకరికొకరు తెలియజేసుకున్నారు

## రేగా కాంతారావును కలిసిన బిఆర్ఎస్ నేతలు



**మణుగూరు ఆర్ సి, సూర్య(మేజర్ న్యూస్) –** పినపాక మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావును బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డితో ఎస్సి సెల్ పినపాక మండల అధ్యక్షులు గుడిగొండ రామకృష్ణ, ఎల్చిరెడ్డి పల్లి గ్రామశాఖ అధ్యక్షులు దాసరి రవి కుమార్ లు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు.

## సిఐ,ఎస్సైలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన గిరిబాబు






**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్)** మండల కేంద్రంలోని సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సిఐ దొబ్బల శ్రీలక్ష్మి,జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి లను బిఆర్ఎస్ పార్టీ వైరా నియోజకవర్గం నాయకులు లకావత్ గిరిబాబు మర్యాదపూర్వకంగా కలిసారు. గురువారం నూతన సంవత్సరం సందర్భంగా సిఐ, ఎస్సై లను కలసిన గిరిబాబు వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూలూరుపాడు మండలం బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చాపలమడుగు రామ్మూర్తి, యాసా నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని, ఎంపీని కలిసిన తుళ్లూరి బ్రహ్మయ్య, ముప్వ విజయ్ బాబు.



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్ )** పొంగిలేటి క్యాంపు కార్యాలయంలో నూతన సంత్సరం సందర్భంగా రాష్ట్ర రెవెన్యూ శాఖ మరియు గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని మరియు ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురామ్ రెడ్డిని గురువారం టి ఎస్ ఐ డి సి చైర్మన్ ముప్వా విజయ్ బాబు మరియు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ మాజీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసారు.

## ఎమ్మెల్యేకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పంచాయతీ పాలక వర్గం

### పలు సమస్యలపై వినతి పత్రం అందజేత



**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్ )** నూతన సంవత్సరం సందర్భంగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను గురువారం అశ్వాపురం సర్పంచ్ బానోత్ సదరన్ లాల్ మరియు పాలకవర్గం కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసి పూలమాలతో సత్కరించారు.పంచాయతీ పరిధిలో పలు సమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. పంచాయతీ పరిధిలో సుమారు 13 రోడ్లు గ్రావెల్ రోడ్లుగా ఉండడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా మంజూరు చేయించాలని వారు తెలియజేశారు. ఈ విషయంపై స్పందించిన ఎమ్మెల్యే సకాలంలో నిధులను మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తుళ్లూరి ప్రకాష్ తాడబోయిన వెంకటేశ్వర్లు, గాదె శ్రీను, బ్యాటరీ షాప్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# దాతృత్వంలో దారా 'యుగంధర్'..















### విలువైన 200 గజాల భూమి దానం

### గతంలోనే 300 గజాలు..

### నేడు మెకానిక్‌ల భవనానికి మరో 200 గజాలు స్థలం కేటాయింపు

### ఓడినా సడలని సేవా గుణం.. మాట తప్పని వైనం

**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) :** రాజకీయాల్లో గెలుపోటముల కంటే ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడటమే గొప్ప గుణమని బిఆర్ఎస్ నాయకుడు, దమ్మపేట మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్ చాటిచెప్పారు. గత స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందినప్పటికీ, నాడు తాను ఇచ్చిన హామీని నెరవేర్చి అందరి ప్రశంసలు అందుకుంటున్నారు. మండల కేంద్రంలోని మోటార్ మెకానిక్ సంఘం సభ్యుల చిరకాల కోరికైన కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ఆయన తన సొంత భూమిని కేటాయించారు.దారా యుగంధర్ దాతృత్వం ఈనాటిది కాదు. గతంలోనే ఇదే ప్రాంతంలో వైద్య అవసరాల కోసం (సబ్ సెంటర్ నిర్మాణం నిమిత్తం) 9లక్షల విలువ చేసే 300 గజాల విలువైన స్థలాన్ని ప్రభుత్వానికి దానం చేసి తన ఉదారతను చాటుకున్నారు. తాజాగా మెకానిక్ సోదరుల ఇబ్బందులను గమనించి, మార్కెట్ యార్డ్ వీధిలో మరో 6 లక్షల రూపాయల విలువ చేసే 200 గజాల స్థలాన్ని గురువారం వారికి అప్పగించారు. మొత్తంగా 500 గజాల విలువైన భూమిని ప్రజావసరాల కోసం కేటాయించి గ్రామాభివృద్ధిలో తనవంతు బాధ్యతను చాటుకున్నారు.పదవులు ఉన్నా లేకున్నా ప్రజల మధ్యే ఉంటూ సేవ చేయడమే తన లక్ష్యమని ఈ సందర్భంగా యుగంధర్ పేర్కొన్నారు. తమ విన్నపాన్ని మన్నించి పెద్ద మనసుతో భూమిని దానం చేసినందుకు గాను మోటార్ మెకానిక్ యూనియన్ సభ్యులు ఆయనను శాలువాతో సత్కరించి, మిఠాయిలు తినిపించి కృతజ్ఞతలు తెలిపారు. పదవిలో లేకపోయినా అడగగానే స్పందించిన ఆయన సేవా దృక్పథాన్ని గ్రామస్తులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మెకానిక్ సంఘం గౌరవ అధ్యక్షుడు ఇలపరోలు కిరణ్ బాబు(చిన్ని), అధ్యక్షుడు ఎస్కే మస్తాన్, ఉపాధ్యక్షుడు లోకేశ్, శ్రీనివాసాచారి, యేసు, నవీన్, భాను, మణికంఠ, పాండు, వినోద్, ప్రకాశ్, రమేష్, జానీ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు





**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)** నూతన సంవత్సరం సందర్భంగా మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావుకు బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు మాజీ ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు. గురువారం నూతన సంవత్సరం సందర్భంగా పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఇంచార్జ్ వనమా వెంకటేశ్వరరావు ని వారి నివాసం వద్ద మర్యాదపూర్వకంగా పలువురు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కలిశారు. అనంతరం వనమాకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చాలు పూల బొకేలు, అందించి లడ్డూ ప్రసాదం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వనమా మాట్లాడుతూ కొత్తగూడెం నియోజకవర్గం ప్రజలందరికీ పార్టీ నాయకులకు, నేతలకు, కార్యకర్తలకు, అభిమానులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అంతేకాకుండా ఈ సంవత్సరం అంతా అందరికీ కలిసి రావాలని ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సంతోషంగా జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కిలారు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు మల్లెల శ్రీరామ్ మూర్తి, వై ఆర్ నాయుడు (డిష్ నాయుడు), కనగాల బాలకృష్ణ, మహిళా అధ్యక్షురాలు మంజుల తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నైనిక



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్) :** 2026 నూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్‌ను ప్రకృతి హరిత దీక్షకురాలు నైనిక రజువా గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారి నూతన సంవత్సర క్యాలెండర్, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తిరుపతి, తిరుమలలో మొక్కల ఆవశ్యకతపై నైనిక రజువా చేసిన ప్రచార దృశ్యాలను చూసిన కలెక్టర్ అభినందనలు తెలిపారు. ప్రకృతి పరిరక్షణపై చూపుతున్న ఆసక్తిని ప్రశంసిస్తూ కలెక్టర్ "వెరీ గుడ్" అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నైనిక తల్లిదండ్రులు దశరథ్ రజువా, ఝాన్సీ రాణితోపాటు కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా నూతన సంవత్సర వేడుకలు





**కొత్తగూడెం, సూర్య( మేజర్ న్యూస్) –** కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలను పార్టీ నాయకులు కార్యకర్తలు గురువారం ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం టౌన్ ప్రెసిడెంట్ ఎండి గౌస్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. అంబరాన్న అంటిన ఈ కార్యక్రమంలో సమిధాన్ బచావో కోఆర్డినేటర్ బాలశౌరి కాంగ్రెస్ మైనార్టీ కొత్తగూడెం టౌన్ అధ్యక్షుడు. ఎండీ ఖాజా బక్ష్. టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎండి దావూద్. టౌన్ జనరల్ సెక్రెటరీ. ఎండి కమర్. మైనార్టీ యూత్ ప్రెసిడెంట్ ఎస్.కె . నయుం, మాజీ ఎంపీపీ కోఆప్షన్ సభ్యులు ఎండి ఆరిఫ్ ఖాన్, సీనియర్ నాయకుడు ఎస్.కె ని సార్. మాజీ కౌన్సిలర్ తంగెళ్ల లక్ష్మణ్. సీనియర్ నాయకుడు మూరె రమేష్ ఎన్ ఎస్ సి జిల్లా అధ్యక్షులు సురేష్. యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్. రాజశేఖర్. మిగతా సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియా సేవ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు





**జ్యూట్ బ్యాగులు తయారీ కేంద్రాన్ని సందర్శించిన సేవ అధ్యక్షురాలు**

**జ్యూట్ బ్యాగ్ తయారీని శ్రద్ధతో నేర్చుకోవాలి**

**సేవా అధ్యక్షురాలు మధురవాణి**

**కొత్తగూడెం సింగరేణి,సూర్య ( మేజర్ న్యూస్ )–** సింగరేణి కొత్తగూడెం ఏరియాలో సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం నూతన సంవత్సర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. అనంతరం గత నెల 20వ తేదీన ప్రారంభించుకున్న జ్యూట్ బ్యాగ్ మేకింగ్ కోర్స్ నేర్చుకుంటున్న సేవా కేంద్రాన్ని సందర్శించారు. అయితే సి.ఈ.ఆర్ క్లబ్ ను కొత్తగూడెం ఏరియా సేవా అధ్యక్షురాలు జి మధురవాణి సందర్శించి వారు నేర్చుకుంటున్న జ్యూట్ బ్యాగ్ తయారీ కోర్స్ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సేవా అధ్యక్షురాలు మాట్లాడుతూ జ్యూట్ బ్యాక్ తయారీ ని శ్రద్ధతో క్రమశిక్షణతో తగిన సమయాలలో హాజరై తయారీ నేర్చుకోవాలని వారి కుటుంబాలను ఆర్థికంగా వెంరంగవరంచంకోవాలని అన్నారు.ప్రస్తుతం కాలంలో ప్లాస్టిక్ ప్లాస్టిక్ వాడకం వలన పర్యావరణ కాలుష్యం అవుతున్నదని కేంద్ర ప్రభుత్వం ఈ జ్యూట్ బ్యాగ్ తయారీ కార్యక్రమాలను నిరుద్యోగ మహిళలకు నేర్పించి వారికి స్వయం లబ్ధిని చేకూరేలా, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా ఈ కార్యక్రమాలను చేపట్టారని ఈ అవకాశాన్ని నిరుద్యోగ మహిళలు సద్వినియోగపరుచుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. అనంతరం సి.ఈ.ఆర్ క్లబ్ నందు జ్యూట్ బ్యాగ్ తయారీ నేర్చుకుంటున్న సేవా సభ్యులతో నూతన సంవత్సరం–2026 సంధర్భముగా సేవా సెక్రటరీ వై. అనిత, లేడీస్ క్లబ్ సెక్రెటరీ సునీత మురళి తో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా సేవాధ్యక్షురాలు మధురవాణి తో పాటు సేవా సెక్రెటరీ వై. అనిత, లేడీస్ క్లబ్ సెక్రటరీ సునీత మురళి, ఎజిఎం (పర్సనల్) జి.వి. మోహన్ రావు మరియు జ్యూట్ బ్యాగ్ తయారీ నేర్పిస్తున్న టీచర్ పద్మావతి, సేవ కో–ఆర్డినేటర్ సిహెచ్ సాగర్, నేర్చుకుంటున్న సేవా సభ్యులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియా జిఎం కార్యాలయంలా నూతన సంవత్సర వేడుకలు





**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** సింగరేణి కొత్తగూడెం ఏరియా లోని జిఎం కార్యాలయం వద్ద గురువారం ఉద్యోగులు, కార్మికులు,అధికారులు గురువారం ఘనంగా నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు విచ్చేసి కేక్ కట్ చేసి ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కార్మికులందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. కొత్తగూడెం ఏరియాకు ఉద్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను రక్షణతో పూర్తి చేసుకోవాలని అన్నారు. నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలలో రక్షణతో చేయుటకు సహకారాన్ని అందిస్తున్న అధికారులకు, ఉద్యోగులకు, కార్మికుల సంఘ నాయకులకు అభినందనలు తెలియజేశారు.ఈ సంవత్సరం యువ రక్తంతో నిండిన సింగరేణి చూస్తున్నానని, ఏరియాకు నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాన్ని తప్పకుండా సాధించగలమని అన్నారు.సింగరేణి సంస్థ ప్రతి ఒక్క ఉద్యోగ సంక్షేమానికి, ఆరోగ్యానికి ఎన్నో లక్షలు ఖర్చు పెట్టడానికి కూడా వెనుకాడడం లేదు అని తెలియజేసినారు. ప్రతి ఒక్క ఉద్యోగి,వారి కుటుంబ సభ్యులు ఆరోగ్యం పట్ల చాలా శ్రద్ధ వహించి తగిన జాగ్రతలు వహించాలని తెలియజేసినారు. ట్రీట్మెంట్ విషయంలో సింగరేణి కల్పించే అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు. ఉద్యోగస్తుడు ఆరోగ్యంగా ఉండడం కోల్ ప్రొడక్షన్ కు కూడా సహాయపడుతుందని పేర్కొన్నారు. కొత్తగూడెం ఏరియా ప్రారంభించినప్పటి నుండి ఇప్పటి వరకు బొగ్గు ఉత్పత్తి రవాణాలలో ఎన్నో సరికొత్త రికార్డులను సృష్టిస్తూ కొత్తగూడెం ఏరియా పేరు సింగరేణి లోనే రికార్డును నెలకొల్పడం ఎంతో సాంతోషదాయకమని, దీనికి ముఖ్య భూమిక పోషిస్తూ భాగస్థులైన ఉద్యోగులను, సూపర్వైసర్లను, యూనియన్లను మరియు అదికారులను అభినంధించినారు. అనంతరం ఈ సంవత్సరంలో 01.01.2026 నకు గాను సర్వీసులు లింకెడ్ ప్రమోషన్స్ (కొత్తగూడెం ఏరియా (74),సత్తుపల్లి ఏరియా (40)), టైం రేటెడ్ వేకెన్సీ (కొత్తగూడెం ఏరియా (27),సత్తుపల్లి ఏరియా (15)) లలో అర్హత కలిగిన ఉద్యోగులకు ప్రమోషన్ ఆర్డర్లను జిఎం అందజేసి ప్రమోషన్ తీసుకున్న ఉద్యోగస్తులకు అభినందనలు తెలియజేశారు.అనంతరం వారు కాంట్రాక్ట్ ఉద్యోగస్తులకు మార్చి, 2024 సంవత్సరం వరకు సీఎంపీఎఫ్ ఎకౌంట్లో ఉన్న మొత్తం అమౌంట్ వివరాలను తెలియజేసే స్లిప్పులను అందజేశారు. కాంట్రాక్టు ఉద్యోగస్తులు వారి మొత్తం సర్వీసు అయిపోయేంతవరకు ఆ అమౌంట్ ను తీసుకోకుండా దాచుకొని పదవి విరమణ అనంతరం వాటిని సద్వినియోగపరుచుకోవాలని ఈ సందర్భంగా వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం జిఎం తోపాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ వి. మల్లికార్జునరావు, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్, ఎస్ఓ టు జిఎం జి.వి కోటిరెడ్డి, ఏజిఎంలుసిహెచ్.రామకృష్ణ, బీభత్స, జి.వీ మోహన్ రావు, ఏజెంట్ రామ్ భరోస్ మహతో , ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం వెంకటేశ్వర్లు, డిజిఎంలు ఎన్. యోహాన్, జై క్రిస్టఫర్, వివిధ విభాగాలధిపతులు, అధికారులు, యూనియన్ నాయకులు, సూపర్వైజర్లు, ఉద్యోగస్తులు, కాంట్రాక్ట్ ఉద్యోగులు, జి.ఎం కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే పాయం, మాజీ ఎమ్మెల్యే రేగాని కలిసిన దోసపాటి





**అశ్వాపురం సూర్య (మేజర్ న్యూస్)** నూతన సంవత్సరం సందర్భంగా మణుగూరు లోఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ని అదేవిధంగా మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు ని గురువారం దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ డైరెక్టర్ పిచ్చేశ్వరరావు కలిసి కొత్త సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేసి వారిరువురికి జ్ఞాపికను అందజేసారు.

# ఫాస్టర్ డా.సుబ్బలక్ష్మికి ఘనసన్మానం



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్ )–** సర్వజ్ఞాని ప్రార్థన మందిరం నిర్వాహకురాలు ఫాస్టర్ డా. కె. సుబ్బలక్ష్మి ని ప్రకృతి ఆశ్రమం నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. నూతన సంవత్సరం వేడుకలలో బాగంగా, గొల్లగూడెంలోని సర్వజ్ఞాని ప్రార్ధనా మందిరంలో గురువారం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశ్రమం నిర్వాహకులు సుగుణారావు మాట్లాడుతూ క్యాన్సర్, ఇతరవ్యాధులకు కారణమయ్యే ప్లాస్టిక్ ను వాడకూడదని, సంస్థ వ్యవస్థాపకులు, ప్రకృతి కవి జయరాజు ఇచ్చిన పిలుపునందుకుని , చర్చ్ లో నెలకు రెండు సార్లు అన్నదానం స్టీల్ ప్లేట్స్, గ్లాసులలోనే చేస్తూ, సభ్యులకు ప్రకృతిపై అవగాహనను కల్పిస్తున్న సుబ్బలక్ష్మి ని ఆశ్రమం తరపున ఎంపిక చేశామన్నారు. ఆమె గత 10 నెలలుగా ఆచరిస్తూ, ప్లాస్టిక్ పై ప్రజలకు అవగాహనను కల్పిసున్నారని తెలిపారు. ఆమె మాట విని అందరూ స్టీల్ పాత్రలనే వాడుతున్నారన్నారు.ఈ సందర్భంగా ఆమెకు మొక్కను అందించి, శాలువాతో ఘనంగా సత్కరించి, ఆశ్రమ మెమంటోను బహూకరించారు. ఈ కార్యక్రమంలో శోభారాణి, బి.శివకుమార్, నాగేశ్వరరావు, అనిల్, సత్తిబాబు, విశ్వేశ్వరీ, శ్రీనివాస్, సౌందర్య, సంధ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉత్పత్తి ఉత్పాదకతలో ఏరియా అగ్రభాగాన నిలవాలి

**సింగరేణియులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన" రజాక్ " కొత్తగూడెం**



**సింగరేణి, సూర్య( మేజర్ న్యూస్ )–** సింగరేణి కొత్తగూడెం ఏరియా కార్మికులు, అధికారులు, ఉద్యోగులకు ఏరియా ఐ ఎన్ టి యు సి ఉపాధ్యక్షులు ఎండి రజాక్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. గురువారం ఏరియా వర్క్ షాప్ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న ఐఎన్టియుసికొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్ కేక్ కట్ చేసి కార్మిక వర్గానికి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ కొత్త సంవత్సరంలో కూడా సేఫ్టీ పరంగా ఉత్పత్తి ఉత్పాదకథలో కొత్తగూడెం ఏరియా ముందు వరుసలో ఉండాలని సూచించారు. అంతే కాకుండా ఆరోగ్యపరంగా ప్రతి కార్మికుడు తమ తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ ముందుకు వెళ్లే విధంగా చూసుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే ఏరియా జనరల్ మేనేజర్ శాలెం రాజు, ఇద్దరు ఉన్నతా అధికారులు, సిబ్బందికి ఆయన శుభాకాంక్షలు తెలిపారు. జిఎం కార్యాలయంలో కేక్ కట్ చేసి వారికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు, ఉద్యోగులు, సూపర్వైజర్లు, డిఎల్ఆర్ కార్మికులు, ఆల్ ట్రేడ్ అప్రెంట్స్ లు పాల్గొన్నారు.

# నూతన మోడల్ ద్విచక్ర వాహనాన్ని ఆవిష్కరించిన" పూనెం"



**లక్ష్మీదేవి పల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** తన అన్న కుమారుడు సుభాష్ చంద్రబోస్ దొర నూతనంగా కొనుగోలు చేసుకున్న ఎస్డి ద్విచక్ర వాహనాన్ని గురువారం సీనియర్ కాంగ్రెస్ నాయకులు పూనెం శ్రీనివాస్ ఆవిష్కరించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలు నడిపే యువత మోటార్ వాహనాల చట్టం ప్రకారం రోడ్లపై జాగ్రత్తగా నడుపుకోవాలని సూచించారు. ఆదివాసి ఉద్యోగుల సంక్షేమ, సాంస్కృతిక సంఘం ఏ ఈ డబ్ల్యూ సి ఏ భద్రాద్రి జిల్లా నాయకులు, మా అన్న వదిన మలకం. సాములు – సుజాత దంపతులు కుమారుడు సుభాష్ చంద్ర దొర నూతన సంవత్సరశీ సందర్భంగా నూతన మోటార్ ద్విచక్ర వాహనశీ కొనుగోలు కార్యక్రమశీలో పాల్గొని అభినందనలు, శుభాకాంక్షలు, తెలిపి ఆశీస్సులు అందించారు. ఈకార్యక్రమంలో ఏ ఈ డబ్ల్యూ సి ఏ రాష్ట్ర నాయకులు తోలెం.వెంకటేశ్వర్లు, హాసన్, రెడ్డి, వేణు, నరేష్ మాధవి,.లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## మానతావాది ఏసుక్రీస్తు, సర్పంచ్ గూదె పుష్పావతి



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)..

ఏసుక్రీస్తు దైవజనుల కోసం తమ ప్రాణ త్యాగాలు చేసిన గొప్ప మానతావాది అని కొణిజర్ల గ్రామ సర్పంచ్ ,గూదె పుష్పవతి పేర్కొన్నారు.స్థానిక కొనిజర్ల చర్చిలో గురువారం జరిగిన 2026 నూతన సంవత్సర వేడుకల కార్యక్రమంలో ఆమె పాల్గొని అందరికీ ముందుగా శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం సర్పంచ్ పుష్పవతి మాట్లాడుతూ... ప్రభువు తన దైవ బలంతో ఎంతో మంది రోగులను స్వస్థత పరిచరని గుర్తు చేశారు.ప్రభువు తన ప్రాణం త్యాగం ద్వారా సమాజానికి శాంతి సందేశ%శీ% ఇచ్చిరన్నారు. ఎన్ని కష్టాలు ఎదురైనా శాంతి మార్గాన్ని ఎంచుకోవాలని,రాజీ మార్గమే,రాజ మార్గమని ఏసుక్రీస్తు బోధించిన ప్రేమ దయ కరుణ విలువలు ను ప్రతి ఒక్కరు తమ జీవితాల్లో అలవర్చుకోవాలని ఆమె కోరారు.2026 సంవత్సరం లో ప్రజలందరూ సుఖ: సంతోషాలతో సంతోషంగా జీవించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సూరంపల్లి రామారావు,మాజీ జడ్పీటిసి సభ్యులు దొండపాటి రమేష్,మాజీ ఎంపిపి,మాజీ జడ్పీటిసి సభ్యులు ఎర్రబాబు, ఉప సర్పంచ్ కొనకంచి మోష,సమత సూపర్ జేమ్స్ పాఠశాల చైర్మన్ ఉమాశంకర్ రావు,రామకోటయ్య, గూదే ఉపేందర్ రావు,చర్చి పాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఓటర్ల జాబితా విడుదల

**: మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి**

**.మున్సిపల్ కార్యాలయంలోని నోటీస్ బోర్డు లో ప్రచురించడం జరిగింది**




ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :

"రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఏదులాపురం మున్సిపాలిటీ ఓటర్ జాబితాను గురువారం మున్సిపల్ కార్యాలయంలోని నోటీసు బోర్డులో ప్రచురించడం జరిగిందని మున్సిపల్ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ ముసాయిదాలో ఎటువంటి అభ్యంతరాలు ఉన్న లిఖిత పూర్వకంగా స్వీకరించి, వాటిని త్వరితగతిన పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఓటర్ విషయంలో ఎలాంటి సందేహాలు ఉన్న లిఖిత పూర్వకంగా అర్జీ చేసుకోవాలని ఆయన తెలిపారు. నేటి నుంచి ఈ నెల 4వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం 5.00 వరకు అర్జీలు స్వీకరించడం జరుగుతుందన్నారు.మున్సిపాలిటీ డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ వార్డ్స్ వారీగా పాత గ్రామపంచాయతీ కార్యాలయాలలో ఓటర్ల సందర్శనార్థం గురువారం అనగా ది:01/01/2026 న – 45256 వేల ఓటర్లు జాబితా ప్రచురించడమైనది.కావున ప్రజలు పరిశీలించుకొనవచ్చును. వివరములకైమున్సిపాలిటీ కార్యాలయం లో సంప్రదించవచ్చును.డ్రాఫ్ట్ పబ్లికేషన్ షెడ్యూల్ తెలియ చేయనైనది ఈ కార్యక్రమంలో సతీష్ టౌన్ ప్లానింగ్ అధికారి, మున్సిపల్ మేనేజర్ నెల్లూరి మని, శ్రీధర్ రెడ్డి, కిరణ్, శ్రీనివాస్ తో పాటు మున్సిపల్ ల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు."

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మంత్రి పొంగులేటి ప్రజా పాలన

**: తుంబూరు దయాకర్ రెడ్డి**

**– క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు**





ఖమ్మం సూర్య టౌన్ న్యూస్

ప్రజా పాలనలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతున్న తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయంలో గురువారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ కార్యక్రమం ఆత్మీయ వాతావరణంలో సాగింది. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ద్వారా ఉమ్మడి ఖమ్మం జిల్లాకు అందుతున్న సంక్షేమ పథకాల ఫలాలు నూతన సంవత్సరంలో కూడా ప్రతి అర్హుడికి చేరాలని దయాకర్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకువస్తున్నాయని పేర్కొన్నారు. ప్రజా పాలనలో రెండేళ్ల కాలంలోనే "మంత్రి పొంగులేటి మార్క్" స్పష్టంగా కనిపిస్తోందని, సొంత నియోజకవర్గం పాలేరుతో పాటు ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఇతర నియోజకవర్గాల్లోనూ సంక్షేమ పథకాల అమలులో ఆయన ప్రత్యేక ముద్ర వేశారని కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌కి నూతన సంవత్సర శుభాకాంక్షలు

**-తెలియజేసిన టీజీవో జిల్లా కార్యవర్గం**

**– టీజీవో భవన్ నందు ఘనంగా నూతన సంవత్సర వేడుకలు**

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):



తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ జిల్లా మ్యాజిస్ట్రేట్, అనుదీప్ దురిశెట్టి ని మర్యాద పూర్వకం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా టీజీవో నూతన క్యాలెండర్ టేబుల్ క్యాలెండర్ ను కలెక్టర్ చే ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. తర్వాత టీజీవో జిల్లా కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు శ్రీ కొంగర వెంకటేశ్వరరావు మోదుగు వేలాద్రి నూతన సంవత్సర కేకును కట్ చేసి జిల్లా కార్యవర్గ సభ్యులకు గెజిటెడ్ అధికారులకు ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లా కార్యాలయంలో ఈ కార్యక్రమంలో రాష్ట్ర రాష్ట్ర బాధ్యులు కొండపల్లి శేషు ప్రసాద్ , హౌస్ బిల్డింగ్ సొసైటీ జిల్లా కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్, మహిళా అధ్యక్షురాలు ఉష్మశ్రీ, కార్యదర్శి సుధారాణి, జిల్లా కార్యవర్గ సభ్యులు కనపర్తి వెంకటేశ్వర్లు, రమేష్, సతీష్, భాస్కర్, తాజుద్దీన్, అరుణకుమారి, మంజుల, వరప్రసాద్, శారద, ప్రిన్సిపల్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి శ్రీమతి నవీన జ్యోతి, జిల్లా వ్యవసాయ అధికారి దన్నసరి పుల్లయ్య, తెలంగాణ గెజిటెడ్ జూనియర్ కాలేజ్ లెక్చరర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు ప్రమీల, కార్యదర్శి నాగేశ్వరరావు, డిగ్రీ కళాశాల అధ్యాపకులు బానోత్ రెడ్డి, బూరుగు శ్రీనివాసు, కుక్కల కార్తీక్, రవికుమార్, పల్లా శ్రీనివాస్, రామచందర్ డాక్టర్ రవి కిరణ్, ప్రవీణ్ కుమార్, తదితరులు హాజరైనారు.

## కేంద్రం ప్రభుత్వం తీసుకొస్తున్న చట్టానికి వ్యతిరేకం

**– ఐఎన్టియుసి**



పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్......

చలో హైదరాబాద్ కార్యక్రమం ఇంద్ర పార్క్ నందు జనవరి 3వ తారీఖున ధర్నా కార్యక్రమం విజయవంతం చేయాలని అసిస్టెంట్ యూనియన్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కర్రి సదానంద రావు పిలుపునిచ్చారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న "వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ ఆజీవిక మిషన్ (గ్రామీణ)" చట్టాన్ని రాష్ట్ర ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం ఐఎన్టియుసి తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. ఈ కొత్త చట్టంలోని నిధుల పంపిణీ విధానంలో రాష్ట్రాలపై 40 శాతం భారం మోపే ప్రతిపాదన అమలు సాధ్యం కాదని ఇప్పుడు ఉన్నటువంటి 60:40 నిష్పత్తి విధించడం వల్ల ఉపాధి కూలీలకు ఉపాధి హామీ ఉద్యోగులకు పథకం అమలు కష్ట సాధ్యమవుతుందని తెలియజేస్తూ కేంద్ర ప్రభుత్వం మాహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ను కొనసాగిస్తూ మునుపటి వలె 100 శాతం నిధులు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం జరిపినటువంటి గౌరవ పంచాయతీరాజ్ %డ% రూరల్ డెవలప్మెంట్ శాఖ,శిశు సంక్షేమ శాఖ మంత్రివర్యులు దనసరి సీతక్క జులై 30 /2025 జరిపిన చర్చల్లో భాగంగా ఇచ్చినటువంటి హామిలను అమలు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి. చిరు ఉద్యోగులమైన ఫీల్డ్ అసిస్టెంట్లకు అమలైన వికలాంగులు, వితంతుల పింఛన్లను తిరిగి కొనసాగిస్తూ సంక్షేమ పథకాలలో కొనసాగించాలని పేర్కొన్నారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఖమ్మం జిల్లా లోని ప్రతి గ్రామపంచాయతీ ఫీల్డ్ అసిస్టెంట్లు, మెట్లు ఉపాధి కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కర్రి సదా పిలుపునిచ్చారు.

## కుట్టు మిషన్ పంపిణి చేసిన పాస్టర్ బోయ ప్రసాద్

**-భరణిపాడు క్రీస్తుసంఘం చర్చిలో ఘనంగా నూతన సంవత్సరం వేడుకలు**



వేంసూరు. సూర్య దినపత్రిక. జనవరి 1. కాంసెన్సీ రిపోర్టర్.

వేంసూరు మండలం లో భరణిపాడు గ్రామంలో క్రీస్తుసంఘం చర్చిలో నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా జరిగాయి నూతన సంవత్సరం కానుకగా సునీత అనే సోదరికి కుట్టు మిషన్ పంపిణి చేశారు అనంతరం క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది ఈ సందర్భంగా పాస్టర్ బోయ ప్రసాద్ మాట్లాడుతూ అందరు సంతోషంగా ఉండాలి ఈ సంవత్సరం దేవుడు అందరిని మంచి దీవెనలు ఇవ్వాలి గ్రామంలో రైతులు, వ్యాపారులు, ఉద్యోగాలు చేసేవారు పని చేసుకునే వారిని దేవుడు దీవిస్తాడు మీ అందరికి సకల సంతోసాలు కలుగును అని చెప్పి గ్రామంలో అందరి కోసం ప్రార్ధన చేశారు ఈకార్యక్రమంలో భాగంగా కుట్టుమిషన్ పంపిణి చేసి ఇంకా మరికొన్ని మిషన్ ద్వారా ఉపాధి మార్గాలు త్వరలో చూపుతానని చెప్పారు ఈ కార్యక్రమం లో గ్రామ పెద్దలు మండపాటి చిన్న మాధవరెడ్డి పరగడుపు అప్పారావు పర్స హనుమంతు గంధం సామెలు వర ప్రసాద్ పరసా వెంకటేశ్వరావు సంఘ సభ్యులు మరియు యూత్ సభ్యులు పాల్గొన్నారు అనంతరం సంఘ సభ్యులు వచ్చిన వారికి విందు ఏర్పాటు చేశారు

# నూతన సంవత్సర శుభాకాంక్షలతో ప్రజాప్రతినిధులకు సన్మానం





**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :-**

ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలో నూతన సంవత్సరం సందరరేగా గ్రామ ప్రజాప్రతినిధులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా మండలంలోని ప్రతి గ్రామ సర్పంచ్‌లకు, వార్డు మెంబర్లకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ సాల్వతో సత్కరించారు.కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను ఘనంగా ప్రారంభించారు. అనం తరం గ్రామ ప్రజలకు మరియు పాల్గొన్న వారందరికీ స్వీట్లు పంచి ఆనందాన్ని పంచుకున్నారు. ఈ వేడుకలు గ్రామంలో ఉత్సాహ భరితమైన, పండుగ వాతావరణాన్ని తీసుకొచ్చాయి.గ్రామాభివ ృద్ధికి నిరంతరం క ృషి చేస్తున్న ప్రజాప్రతినిధుల సేవలను గుర్తించి, వారికి ప్రోత్సాహం అందించాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ ు ప్రజల విశ్వాసానికి తగ్గట్టుగా గ్రామ అభివ ృద్ధికి మరింత క ృషి చేస్తామని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి అర్హునికి అందేలా పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. నూతన సంవత్సర ఆరంభంలో ప్రజాప్రతినిధులకు ఇలా గౌరవం కల్పించడం అభినందనీయమని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# ఎస్సీ బాలుర హాస్టల్ (బి)విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

షెడ్యూల్డ్ కులాల అభివ ృద్ధి శాఖ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన గ్రీటింగ్ కార్డ్స్ పై ఖమ్మం నగరంలోని ప్రభుత్వ ఎస్సీ బాలుర హాస్టల్ 'బి' విద్యార్థులు తమ స ృజనాత్మక ప్రతిభను చాటుకుంటూ ప్రభుత్వం అందిస్తున్న పథకాలకు సంబంధించిన కొటేషన్స్ పొందుపరుస్తూ, స్వయంగా తయారు చేసిన అందమైన గ్రీటింగ్ కార్డులను జిల్లా కలెక్టర్ శ్రీ అనుదీప్ దురిశెట్టి దంపతులకు, అదనపు కలెక్టర్ పి.శ్రీనివాస రెడ్డి కి, జిల్లా అధికారులు గుడికందుల జ్యోతి, నారీ విజయలక్ష్మి, టీఎన్జీవోస్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు, కార్యదర్శి కొనిదెన శ్రీనివాస్ లకు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. విద్యార్థులు ఎంతో శ్రద్ధతో, క ృషితో రూపొందించిన ఈ గ్రీటింగ్ కార్డులు వారిలోని ప్రతిభ, స ృజనాత్మకతతో పాటు సామాజిక బాధ్యతను ప్రతిబింబించాయని ఈ సందరరేగా అధికారులు విద్యార్థులను అభినందిస్తూ, భవిష్యత్తులో మరింత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ప్రోత్సహించారు.జిల్లాలో హాస్టల్ సంక్షేమ అధికారులు సిబ్బంది విద్యార్థులకు అందిస్తున్న మార్గదర్శకత్వం, స్ఫూర్తిదాయక కార్యక్రమాలు హర్షనీయమని అధికారులు ప్రశంసించారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించి, వారి వ్యక్తిత్వ వికాసానికి దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల అభివ ృద్ధి శాఖ డిప్యూటీ డైరెక్టర్ గుడికందుల జ్యోతి, వసతి గ ృహ సంక్షేమ అధికారి కోటపాటి రుక్మారావు, సూపర్నిడెంట్స్ రహీముద్దీన్, వెక్కిరాల శ్రీనివాస్, సముద్రాల శ్రీనివాస్, ఆఫీస్ సిబ్బంది అస్లాం ఖాన్, శంకర్, రాకేష్,నెల్లూరి నాగేశ్వరరావు, వెంకటరెడ్డి, తిరుపతిరావు, నరేందర్, రమేష్, హనుమంతరావు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# మదర్ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేదలకు రగ్గులు పంపిణీ

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**



మదర్ సేవా ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో నూతన సంవత్సర సందరరేగా తిరుమ లాయపాలెం మండల కేంద్రంలోని 100 మంది పేదలకురగ్గులను పంపిణీ చేశారు. ఈ సందరరేగా మదర్ సేవా ట్రస్ట్ చైర్మన్ మందడి ఇజ్రాయిల్ మాట్లాడుతూ.. ఈ ప్రాంతంలో చలి ఎక్కువగా ఉండడంతో వ ృద్ధులు చిన్నపిల్లలు ఇబ్బంది పడుతున్నారని, తగ్గిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో పేదలు ఎటువంటి అనారోగ్య సమస్యలు వచ్చినా ఆస్పత్రికి వెళ్లి చూపించుకోవాలన్నారు. ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. తాగునీరు మరగపెట్టి తాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గండమల్ల ఐశయ్య,అరుణ, వినోద, తదితరులు పాల్గొన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వేలాది మంది పేద ప్రజలకు మదర్ సేవా ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేస్తున్నందుకు చైర్మన్ మందడి ఇజ్రాయిల్ ను ను తిరుమలాయపాలెం మండల ప్రజలు అభినందిస్తున్నారు. ఇలాగే మరెన్నో కార్యక్రమాలు చేయాలని కోరుచున్నారు. మదర్ సేవ ట్రస్ట్ చైర్మన్ మందడి ఇజ్రాయిల్ తను నమ్మిన సిద్ధాంతం కోసం, పేద ప్రజల బాగు కోసం ఇలాగే ముందుకు పోతానని, మండలంలోని పేద ప్రజలకు ఎవరికీ ఏమీ అవసరం ఉన్నా మదర్ సేవ ట్రస్టును సంప్రదించవలసిందిగా వారు సూచించారు.

# ముదిరాజ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన పిట్టల నాగేశ్వరరావు

**ఖమ్మం (సూర్య బ్యూరో):**



ముదిరాజుల అభ్యున్నతి, ఐక్యత కోసం కృషి చేస్తున్న శ్రీనివాస్ మారబోయిన అభినందనీయుడని ముది రాజ్ సంఘం వ్యవస్థాపకులు కాశబోయిన అనంతరాములు, పిట్టల నాగేశ్వరావు అన్నారు. ముదిరా జుల పేర్లు, వ ృత్తి, ఉద్యోగం, హెూదా, చిరునామా ను తెలియజేస్తూ శ్రీనివాస్ మారబోయిన ఆధ్వర్యంలో రూపొందించిన పంచరంగుల జై ముదిరాజ్ నూతన ఆంగ్ల సంవత్సరం క్యాలెండర్ - 2026 ను వారు ఖమ్మంలో ఆవిష్కరణ చేశారు. కార్యక్రమంలో ముదిరాజ్ ప్రముఖులు... రావుల హనుమంతరావు, గోల్కొండ అంజయ్య, ముద్దనబోయిన మంగయ్య, లింగనబోయిన లక్ష్మణ్, నర్ల శేషయ్య, నిర్మల సురేష్, చిక్కుల్ల నారాయణరావు, వెంకీ, ముల్కలపల్లి సంగమేశ్వర రావు, కొప్పెర క ృష?, శ్రీనివాస్ మారబోయిన తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చాట్ల అనిల్ జన్మదిన వేడుకలు

**కల్లూరు సూర్య న్యూస్**

**జనవరి 1 :**





మండల పరిధి చెన్నూరు గ్రామానికి చెందిన మం డల బిఆర్ఎస్ పార్టీ అధ్య క్షులు చెన్నూరు సొసైటీ మాజీ అధ్యక్షులు పాలెపు రామారావు ఆధ్వర్యంలో పాలెపు ప్రధాన అను చరులు చాట్ల అనిల్ జన్మదిన వేడుకలను గురువారం తన నివాస గ ృహమైనటువంటి చెన్నూరు గ్రామంలో బారీ కేక్ కట్ చేసి ఈ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. అనంతరం అనిల్ మీడియాతో మాట్లాడుతూ మేము బ్రతికి ఉన్నంత వరకు పాలెపు రామారావు వైపునే వుంటామని అటువంటి నాయకులు ఈ గ్రామంలో పుట్టి పెరగడం మా చెన్నూరు గ్రామ అద ృష్టమని అటువంటి అద ృష్ట వంతుడు కు మేమంతా జీవితాంతం ఎళీలీణ పడి ఉంటామని అనిల్ తన ఆనందాన్ని చాటుకున్నారు ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్ జినుగు శ్రీనివాసరావు గ్రామ బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు సి పి యం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కురుమలకు అన్ని విధాలుగా అండగా ఉంటా.. మరాటి రమేష్

**-నూతన కమిటీ ని ఘనంగా సన్మానించిన కుల పెద్దలు**



**ఖమ్మం టౌన్ సూర్య (మేజర్ న్యూస్)**



కురుమలకు ఎటువంటి సమస్యలు వచ్చినా అన్ని విధాలుగా అండగా ఉంటా నని కురుమ సంఘం పట్టణ అధ్యక్షులు మరాటి రమేష్ పేర్కొన్నారు. గత నాలుగు రోజుల క్రితం ఖమ్మం టౌన్ లోని కురుమ కులస్తులు నూతన కమిటీ ఏర్పాటు కోసం నిర్వహించిన ఎన్నికలలో అధ్యక్షులుగా మరాతో రమేష్,ప్రధాన మాలిగా గౌరీ శంకర్, కోశాధికారిగా చిందం సైదులు గెలుపొందిన సంఘటన విదాతమే.గెలుపొందిన సందరరేగా నూతన కమిటి సభ్యులకు బీరప్ప స్వామి ఆలయం వద్ద సన్మాన కార్యక్రమాన్ని పెద్దకురుమ మలగ మధు అధ్యక్షతన గురువారం ఏర్పాటు చేసారు...సన్మానకార్యక్రమానికి చెలోజి దయ్యాల రామమల్లేషం,జిల్లాద్యక్షులు చిన్నం మల్లేశం,ప్రధాన కార్యదర్శి పగడాల మధు, గౌరవ సలహాదారులు మాయర గంగయ్య హాజరై కమిటి సభ్యులను అభినందించి నూతన సంవత్సర%శీ% శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం టౌన్ కులపెద్దాలు,యూత్ కమిటి సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు.ఈ సందరరేగా టౌన్ అధ్యక్షులు మరాటి రమేష్ మాట్లాడుతూ...బీసీ కులాల్లో కురుమలు సామాజిక రాజకీయ,హార్దిక,విద్య పరంగా చాల వెనుకబాటు లో వున్నారని,సంచార జాతులుగా పిలువబడే కురుమలు అన్ని రంగాలలో అభివ ృద్ధి కావాలంటే కేవలం విద్యతో మాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు.మానవ హక్కుల పరిరక్షణ కమిటి జిల్లా అధ్యక్షులు,కురుమ సంఘం పట్టణ కమిటి అధ్యక్షునిగా వున్న తను సంఘం సభ్యులకు సేవ చేసే అద ృష్టం కల్పించటం తన పూర్వజన్మ సుక ృతం మని పేర్కొంటూ కురుమ అభివ ృద్ధి కోసం తన వంతు క ృషి చేస్తానని అన్నారు.పట్టణంలో వున్న కురుమలను గత100 ఏళ్ల నుండి నేటి వరకు కూడా ఏ రాజకీయ పార్టీ నాయకులు,పాలకులు గుర్తించలేదని ఇక నైనా జరగబోవు కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయుటకు అవకాశం కల్పించాలని ఈసందరరేగా విజ్ఞప్తి చేశారు.ఎన్నికల్లో ఓట్లు వేసి గెలిపించిన పట్టణ కురుమ కులబాంధవులకు క ృతజ్ఞతలు తెలిపారు.